ఇంగ్లీషు తయారు
రేడియోలు, గ్యాసులైట్లు, పెన్నులు
కప్పులు, సాసర్లు, ఎలక్ట్రిక్ ప్లేటు,
యిస్త్రీపెట్టెలు, వగైరా అమకమునకు సిద్ధముగా వున్నవి.
విక్టరీ స్టోర్సు,
మెయిన్ బజారు, - గుంటూరు.
మర్‌ఫీ రేడియోలు 11 వ సారి సప్లయి వచ్చుచున్నవి!

ఆంధ్రపత్రిక.

ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
"సిద్ధమకరధ్వజ"
బంగారు భస్మ విడిగా యివ్వబడును.
రు॥ం 1 కు రు. 60-0-0.
అన్ని ఆయుర్వేదౌషధములు దొరకును.
క్యాటలాగు వుచితం.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బాడీపేట — గుంటూరు.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 MONDAY 23rd September 1946 No. 148 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

సక్రమపరిపాలనకై కేంద్రప్రభుత్వం సరికొత్త ఏర్పాట్లు

పాతసామ్రాజ్యపద్ధతులకు స్వస్తి

కేబినెట్ సెక్రటేరియట్ స్థాపన

వివిధశాఖల కార్యదర్శులతో 8 ప్రత్యేక కమిటీల నియామకం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: కేంద్ర మంత్రివర్గానికి సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న హెచ్. ఎం. పటేల్ ను ప్రభుత్వ ఉపాధ్యక్షుడైన పండిట్ నెహ్రూకు ముఖ్య ప్రైవేట్ సెక్రటరీగా కూడా నియమించారు. నిత్య పరిపాలనకు సంబంధించిన సమస్యలను జవహర్‌లాల్ నెహ్రూకు విమర్శగా తెలియజేస్తుండడం ఇకపై విధులలో ప్రధానమైనది. కేంద్ర ప్రభుత్వం ఏర్పడినా ప్రధాన సమస్యను ఎదుర్కొన్నట్లయితే, కార్యదర్శి హెచ్. ఎం. పటేల్‌గారు పండిట్ నెహ్రూకు యథోచిత సలహాను ఇచ్చి సహాయపడుతుంటారు.

కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి పదవిని ఇటీవలనే ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ సభ్యులందరికీ ముఖ్యమైన విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేయడానికి ఈ కార్యదర్శి వివిధ శాఖలను ఏర్పాటుచేసి పనిచేస్తున్నాడు. అచిరంకాలంలో దీన్ని ప్రధానామాత్యుని అధ్యర్యం కింద పనిచేసే శాఖగా మార్చివేయడం జరుగుతుంది.

ప్రస్తుత మంత్రివర్గం ఇదివరలో ఏర్పడిన వైస్రాయి కార్యవర్గం మాదిరిగా కాకుండా పరస్పర సహకారంతో, సమష్టి బాధ్యతతో ఏకకూటంగా పనిచేస్తున్నది.

2 వ పేజీ చూడుడు.

ఉన్నతోద్యోగం కంటె శాంతిస్థాపనాకృషే ముఖ్యమని వాలెస్ ఉద్ఘాటన

వాషింగ్టన్, సెప్టెంబరు 21: అమెరికా ప్రభుత్వ వాణిజ్యశాఖ కార్యదర్శి పదవినుంచి బర్తరఫ్ అయిన హెన్రీ వాలెస్ గత రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, ప్రభుత్వ ఉన్నతోద్యోగంలో ఉండడం కంటె శాంతి సంస్థాపనకు కృషి చేయడం చాలా ముఖ్యమైందన్నాడు.

అధ్యక్షుడు ట్రూమన్ చర్యవల్ల తాను మానం అవలంబించవలసిన యోగం తప్పిందనీ, మానవుడూ, ప్రపంచమూ ఉండడమో, ఊడడమో అమెరికా విదేశాంగ విధానం మీదనే ఆధారపడి ఉన్నదనీ వాలెస్ అన్నాడు.

రెండు ప్రపంచ యుద్ధాలకు దారితీసి, మరో యుద్ధానికి, ఈసారి అటమిక్ యుద్ధానికి, దారితీసే టట్టున్న వాస్తవిక, మూలకారణాలు సమగ్రంగా గుర్తించబడలేదనీ, శాంతి సంస్థాపనకు సర్వథా కృషి చేయడం అమెరికా పవిత్ర కర్తవ్యమని తన విశ్వాసమనీ వాలెస్ అన్నాడు.

యుద్ధాలకు, అవి ఎవరిచే ప్రారంభింపబడిన వైపట్టికీ, తాను ప్రతికూలుడనీ, 'ఏక ప్రపంచ' ఆశయంతో కృషి చేయాలనీ, చిన్న రాజ్యాల హక్కులను గుర్తించాలనీ, ప్రజల సమస్యలు ఏమిటో అర్థం చేసుకొని, గ్రహించి, బహిరంగ చర్చల ద్వారా విదేశాంగ విధానం ఏర్పరచుకోవడంలో పాల్గొంటేగానిశాంతిసంస్థాపన కృషి ఫలించదనీ తాను ఆకృషి జరుపుతూనే ఉంటాననీ వాలెస్ అన్నాడు.

ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం

లీగు కార్యాచరణసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: అ. భా. ముస్లింలీగు కార్యాచరణసంఘం ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమ కార్యక్రమాన్ని స్థూలముగా నిర్ణయించడం జరిగింది, వివరాలు నిర్ణయించడానికి ఇంకా కొంతకాలము పడుతుంది.

ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమము "శాంతియుతంగానూ, చట్టవిరుద్ధంగానూ" ఉంటుందని ఒక ప్రముఖ లీగునాయకుడు అన్నాడు.

స్థూలంగా, కార్యక్రమంలో ఈఅంశాలు ఉన్నవని తెలుస్తున్నది: పికెటింగు; శిస్తు నిరాకరణ; ఆదాయపుపన్ను నిరాకరణ; 144 వ సెక్షన్ను అనుసరించి జారీ చేసే ఉత్తరువులను ఉల్లంఘించడము. అవసరమైతే, ఆయా రాష్ట్రాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని సవరించుకోవచ్చును.

కార్యాచరణసంఘ సమావేశము వచ్చే మంగళవారానికి వాయిదా పడింది; కాని అవసరమైతే ఈలోగానే సమావేశం కావచ్చును.

కాంగ్రెసు నిబంధనావళి

సంస్కరణ సంఘ సమావేశం

ఢిల్లీ, సెప్టెంబరు 20: కాంగ్రెసు నిబంధనావళి సంస్కరణకై నియమింపబడిన ఉపసంఘము డా॥ రాజేంద్రప్రసాదుగారి భవనంలో ఈవాళ సాయంత్రం రెండుగంటలనేపు సమావేశమై, కాంగ్రెసు చట్టంలో తీసుకొని రావలసిన మార్పులపైనం గురించి కొంతమేరం చర్చించారు. ఉపసంఘం మళ్లీ రేపు సమావేశమౌతుంది.

డా॥ రాజేంద్ర ప్రసాదు, డా॥ పట్టాభి సీతారామయ్య, శ్రీ ఆర్. ఆర్. దివాకర్, శ్రీ సాదిక్ ఆలీ సమావేశానికి హాజరైనారు; ప్రత్యేక ఆహ్వానం మీదట శ్రీ పురుషోత్తమ్ దాస్ త్రికమ్‌దాస్‌గారు కూడా సభకు వచ్చారు.

శ్రీయన్. జి. రంగా

కరాచీ, సెప్టెంబరు 21: కోపన్‌హేగన్‌లో, ఆహార వ్యవసాయసంఘ సమితులకు, అభ్యర్థులుగా వెళ్లిన ప్రొఫెసర్ రంగా, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు గారలు, ఈరాత్రి 'C.O.A.C. యాక్టు' మీద కరాచీ చేరుకొన్నారు.

రేపు న్యూఢిల్లీకి ప్రయాణమవుతున్నారు.

ఈవారంలో పారిస్, పాలస్తీనా, కైరో సమాలోచనల ధోరణి

రాయిటర్ రాజకీయ విలేఖరి సమీక్ష

లండన్, సెప్టెంబర్ 22: బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ ఈ వారాంతాన తిరిగి పారిస్ వెడుతాడు. పాలస్తీనా వ్యవహారాల సమాలోచనల నిమిత్తంఇతడు లండన్‌వచ్చి పక్షంరోజులయింది.



ఎర్నెస్ట్ బెవిన్

బెవిన్ పారిస్‌వెళ్లడం తోడనేముందు, ఈమధ్య వాలెస్ చేసిన ప్రసంగంవల్ల బ్రిటన్ అమెరికాల విదేశాంగ విధానం విషయమై రేగిన సందేహాలను నివర్తిచేయవలసివుంది. అధ్యక్షుడు ట్రూమన్ కొంచెము అటూ ఇటూ ఊగి చివరకు బైరన్స్‌నే బలపరచినప్పటికీ, వెనక ఉడ్రో విల్సన్‌కు జరిగినట్లే ఈసారి బైరన్స్ పారిస్‌నుంచి ఇంటికి వెళ్లేసరికి అమెరికా ప్రభుత్వం అతని విధానంలో తనకు సంబంధం లేదంటుందేమోనన్న అనుమానం ఇంకా పూర్తిగా తొలగలేదు.

పోతే, బెవిన్ ఇంకో ముఖ్యమైనపని చేయవలసివుంది. అదేమిటంటే, చర్చిల్

(2-వ పేజీ చూడుడు)

పండిత నెహ్రూ గారి అధ్యక్షతను కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఎ.ఐ.సి.సి. సమావేశం కార్యక్రమంగురించి చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: కాంగ్రెసు కార్యవర్గము ఇవాళ మధ్యాహ్నం న్యూఢిల్లీలో గాంధీమహాత్ముడు బసచేస్తున్న వాల్మీకి మందిరంవద్ద 2 గం. 30 ని. కు సమావేశమైంది. సమావేశం మూడున్నర గంటలసేపు జరిగింది. కార్యవర్గము ఈ సభలో అ. భా. కాంగ్రెసు సంఘ సమావేశం ముందుంచవలసిన చర్చా ప్రణాళి విషయమై సమాలోచనచేసింది. తాత్కాలిక ప్రభుత్వస్థాపనను ఎ. ఐ. సి. సి. చేత ఆమోదింపచేయడము; కాంగ్రెసు అధ్యక్షత; ప్రభుత్వసభ్యులు కార్యవర్గసభ్యులుగా ఉండడం విరమించుకొనవలెనా లేదా అన్నవిషయము; ఈ మూడు విషయాలే, సెప్టెంబరు 23 న సమావేశంకానున్న అ. భా. కాంగ్రెసు సంఘము చర్చించవలసిన ప్రణాళికలలో ప్రధానాంశాలుగా ఉంటవి.

కార్యవర్గము ఇవాళటి సమావేశమును కేవలం వ్యవహారపరళిలో ప్రశాంతంగా సంరంభరహితంగా జరిపింది; రేపటి సమావేశమూ ఇదే మాదిరిగా నిరాడంబరంగా జరిగిపోతుంది. సోమవారంనాడు ప్రారంభంకానున్న ఏ. ఐ. సి. సి. సమావేశం కూడా ఈ పద్ధతిగానే జరుగుతుందని అనుకుంటున్నారు.

కార్యవర్గముయొక్క తాత్కాలిక ప్రభుత్వస్థాపన నిర్ణయమును ఆమోదించవలసిందిగా ఏ. ఐ. సి. సి. సమావేశంలో ఓం ప్రథమంగా ప్రతిపాదించ బడుతుంది. అయితే, కార్యవర్గము ఈ విషయమును గురించి ఆద్యంతము వివరించే సమగ్రమైన తీర్మాన మేదీ ప్రతిపాదించబోదని అనుకుంటున్నారు. ఏసంగతి సందర్భాలలో తాత్కాలిక ప్రభుత్వమును స్థాపించినదీ, దానికి పరిస్థితులు ఎలా అనుకూలించిందీ వివరీకరిస్తూ రాష్ట్రపతి ఒక ప్రకటన మాత్రం చేస్తాడు.

ఏ. ఐ. సి. సి. సభ్యులు దాఖలుచేసిన తీర్మానాలు కొన్ని చాలా తీక్ష్ణధోరణిలో ఉన్నవి. తాత్కాలిక ప్రభుత్వము నుంచి కాంగ్రెసు సభ్యులను తక్షణమే ఉపసంహరించవలసినదిగా ఒక తీర్మానంలో

(2-వ పేజీ చూడుడు)

కొత్త హైకమిషనర్‌కు రాజకీయ బాధ్యతలు?

లండన్ అధికారవర్గాల అభిప్రాయం

లండన్, సెప్టెంబరు 21: భారత రాజ్యాంగ సమస్యా పరిష్కారానికి సంబంధించిన రాయబారాలలో ఇప్పటివరకూ వైస్రాయి వేవలే అధికబాధ్యత వహిస్తున్నాడు. ఇకమీద జరిగే రాయబారాలలో ఇండియా హైకమిషనర్ టి. ఏ. పాస్ విశేష బాధ్యతలను నిర్వహిస్తాడని ఇక్కడ ఉన్నతాధికార వర్గాలవారనుకుంటున్నారు.

భారతదేశంలో బ్రిటిషు ప్రభుత్వాధిపతి హోదాలో పనిచేస్తున్నప్పటికీ, వైస్రాయి వేవల్ అనేక భారతీయ సమస్యలలో ప్రమేయం పెట్టుకోవలసి వస్తున్నదనీ, బ్రిటిషుప్రభుత్వం తరఫున ప్రాతినిధ్యం వహించే వ్యవధి అప్పుడప్పుడు చిక్కడంలేదనీ వీరు తెలియజేస్తున్నారు.

భారతదేశంలో బ్రిటిషుప్రభుత్వం తరఫున ప్రాతినిధ్యం వహించి చేయవలసిన పనులలో కొత్త హైకమిషనర్ పాస్ విశేషబాధ్యతలను తనపై వేసుకోవచ్చు. వాణిజ్య వ్యవహారాలనేగాక, రాజకీయ వ్యవహారాలనుకూడా ఎక్కువగా ఇతడు చూస్తుంటాడు. అ. అ. ప్రె.

కేంద్రప్రభుత్వంలో చేరిన కార్యవర్గ సభ్యులు తమ కార్యవర్గసభ్యత్వాలకు రాజీనామా ఇవ్వాలని నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21: తాత్కాలిక కేంద్రప్రభుత్వములో చేరిన కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు అయిదుగురున్నూ తమ కార్యవర్గసభ్యత్వాలకు రాజీనామా ఇవ్వవలసిందే అని కాంగ్రెస్ కార్యవర్గం నేటి మధ్యాహ్నం జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు రూఢిగా తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, రాజేంద్ర ప్రసాద్, శరత్‌బోస్, సి. రాజగోపాలాచారిగార్లు అయిదుగురూ ఆ తీర్మానాను సారం రాజీనామా ఇవ్వవలసివుంటుంది.

పండిట్ నెహ్రూ రాజీనామా వల్ల కాంగ్రెస్ అధ్యక్షుస్థానం ఖాళీ అవుతుంది. కనుక అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకోవలసి వుంటుంది. అప్పుడు ఆ కొత్త అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకుంటాడు.

కాంగ్రెసు పెత్తందార్లు ప్రభుత్వ అధికారాన్ని స్వీకరించినారు. కనుక వారు ఆబాధ్యతను ఆదర్శప్రాయంగా నిర్వహింపవలసివుంటుందనీ, అందువల్ల వారు ఇతర వ్యాపకాలన్నింటినీ వదులుకొని కేవలం పరిపాలనా కార్యక్రమాన్ని గురించే విచారించాలనీ కార్యవర్గం అభిప్రాయపడినట్లు తెలుస్తుంది.

సోమవారం అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమైనప్పుడు పండిట్ నెహ్రూ, అధికార స్వీకారంవల్ల ఏర్పడిన కొత్తపరిస్థితులను వివరిస్తూ, కార్యవర్గంనుండి తొలగుటకు అనుమతి నివ్వవలసిందని అఖిలభారత కాంగ్రెస్ కమిటీని కోరుతూ ఒకప్రకటన చేస్తారు.

కాని కొత్త అధ్యక్షుణ్ణి కాంగ్రెస్ ప్రతినిధులు ఎన్నుకోవడమా లేక అఖిల భారత కాంగ్రెస్‌కమిటీ ఎన్నుకోవడమా అనే విషయంమీద ఇంకా భిన్నాభిప్రాయాలున్నాయి. రెండునెలల్లో కాంగ్రెస్ మహాసభ జరుగనున్నది. కనుక, అధ్యక్షుని ఎన్నికపద్ధతిని మార్చవలసిన అవసరంలేదనీ, కొత్త అధ్యక్షుని ఎన్నిక అయి మీరట్ కాంగ్రెస్‌లో కొత్త అధ్యక్షుడు తన కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకొనేవరకూ ఇప్పటి కార్యవర్గమే ఉండవచ్చునని కొందరంటున్నారు.

"నేను సలహా ఇవ్వడం భావ్యం కాదు"

విలేఖరులకుగాంధిజీహితవు

అహమ్మదాబాదు, సెప్టెంబర్ 22: 'విలేఖరులకు విజ్ఞప్తి' అనే శీర్షిక కింద గాంధిజీ ఈవారపు హరిజన పత్రికలోఈవిధంగా వ్రాస్తున్నాడు:

"కొత్త కేంద్రప్రభుత్వంలో తమ స్థానాలు సమకూర్చవలసిందని కొందరు, వివిధ ప్రాంతాలలో జరుగుతున్న సమ్మెల విషయమై మీ అభిప్రాయ మేమిటని మరికొందరు, నిరాహారదీక్షను గురించి ఇంకా కొందరు పత్రికరుషులు నాకు తంతివార్తలు ఇచ్చి తమ డబ్బును వృథా చేస్తున్నారు. వీరందరూ అవసరంగా ప్రయాసపడి, తమ డబ్బును వెచ్చిస్తున్నారనేగాక, ఇప్పటికే విపరీతంగా పనిలో మునిగివున్న సహచర బృందానికి మరీ ఎక్కువ పనిపేరు పడేటట్లు చేస్తున్నారని కూడా చెబుతున్నాను. మంత్రులనెన్నుకునే విషయంలో మన జాతీయ మంత్రివర్గానికి ఏవిధమైన సలహాఇచ్చే ఉద్దేశమూ నాకులేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. నేనుగాని, తదితరులుగాని మంత్రివర్గానికి ఈవిధంగా సలహా ఇవ్వడం తప్పుపనేనని నా అభిప్రాయం. జాతీయ మంత్రివర్గం సమర్థతతో, త్రికరణశుద్ధిగా ప్రజాసేవ చేయవలెనంటే, మిగతా మంత్రుల ఎన్నిక విషయాన్ని మంత్రివర్గానికే యథేచ్ఛగా వదలివేయడం అవసరం.

సంప్రతింపుల సంఘస్థాపనలో అసంబద్ధ పద్ధతులు

సంస్థానాధీశులకు డాక్టర్ పట్టాభిగారి హెచ్చరిక

ఢిల్లీ, సెప్టెంబరు 21: స్వదేశసంస్థాన ప్రజామండలి అక్టింగు ప్రెసిడెంటయిన డా॥ పట్టాభిసీతారామయ్యగారు సంస్థానాధీశులను హెచ్చరిస్తు యిలా ప్రకటించారు.



స్వదేశసంస్థాన ప్రజలలోనే గాక, సంస్థానప్రభువులలోకూడా కొంత సంచలనం కలిగింది. ఎండిపడియున్న అస్థిపంజరములకు ఊపిరివచ్చినట్లుగా నున్నది. స్థాణువులవలె స్తబ్ధముగా నుండిన సంస్థానాధీశులిప్పుడు కండ్లుతెరచి నలదిశల కలియజూచుచున్నారు. జడత్వము పోయినంత మాత్రమున ప్రయోజనములేదు. నిద్రావస్థకూడా పోవలెను. సకాలంలో నిద్రమేల్కొని దేశపరిస్థితులు ఎంతవేగంగా ముందుకు నడచుచున్నదో గమనించి గ్రహించవలెను; తమకర్తవ్యమును గుర్తెరింగి కార్యదీక్షాదక్షులు కావలెను. తామసించుట కిక తగదని జహూరుగా తయారు కావలెను. ఒక్కొక్కప్పుడు కాలమహిమాప్రభావమువల్ల శతాబ్దములో జరుగవలసిన మార్పులన్నియు ప్రచండవేగముతో ఒక్క దశాబ్దములోనే పూర్తికాగలవు. దశాబ్దములో జరుగగల మార్పులన్నియు ఒక్క సంవత్సరములోనే ముగియవచ్చును. లేదా కొలదివారములలోనే సిద్ధింపవచ్చును. కాబట్టి యిట్టి కాలమాన పరిస్థితులలో సంస్థానాధీశులు తమ పురాతన పాత పద్ధతులనే ఇంకను పట్టుకొని ప్రాకులాడు చుండినయెడల చేటువాటిల్లునని తప్పక గ్రహించవలెను. భారతదేశ నూతన రాజ్యాంగ విధానము అమలులోనికి వచ్చిన పిమ్మట, సంస్థానాధీశుల కార్యభారము మరింత క్లిష్టము కాగలదు. అప్పుడు వారు తమ సంస్థానములలో కలిగెడి జనసంక్షోభము నణచుటకు గాని, పరరాజుల దండయాత్ర కెదురొడ్డుటకు గాని, బ్రిటిషు సార్వభౌముని సహాయము సైనను, బ్రిటిషు సేనల సహాయము సైనను అపేక్షించుట కిక యవకాశముండదు. అప్పుడు వారు స్వసామర్థ్యముపైనే నమ్మకొని యుండవలెను. తమ సంస్థాన ప్రజలతో తాము విరోధులుగాక, విహితులుగా వ్యవహరించవలసియుండును. వారుభయులకు మధ్య మరొకరు జోక్యం కల్పించుకొనరు. ఇటువంటి అవస్థ వారికి ఉత్తరోత్తర ఏర్పడుచున్నందుకు సంస్థానాధీశులెంతటి స్థబ్ధులైనను సంతోషింపజాలరు. సంస్థానాధీశులబుద్ధిశాలులైన యెడల కాలమహిమా ప్రభావము అనుల్లంఘనీయమని గ్రహించి కాలపరివర్తనముల కనుగుణముగా ముందంజ వేయవలెను. కొచ్చిను మహారాజాగారు ఇటీవలచేసిన ప్రకటనమే యిందుకు తీర్మానము. కొచ్చిను మహారాజాగారు తమ సంస్థానం నూత్న సంస్కారములకు ముస్తాబు తీర్చిరి. అందులో అక్కడక్కడ కొన్ని లోటుబాట్లు ఇంకనుకలవు. వాటిని కూడా వారు త్వరలోనే సరిచేయవలెను. ప్రజాశాంతి రక్షణయును, న్యాయనిర్ణయ శాఖయును మహారాజాగారు తమకళ్లముందే ఉంచుకొన్నారు. ఈ వ్యవహార శాఖను కూడా వారు ప్రజాయత్త మొనర్పవలెను. బాధ్యతాయుత ప్రభుత్వము కొచ్చిను సంస్థానములో అమలుపరచబడు చున్నది. కొచ్చినులో జరిగిన రాజ్యాంగ సంస్కరణమే తిరువాన్కూరులోకూడా సందర్భోచితమైన మరొక రూపమున అమలులోనికి రాగలదు.

మైసూరు సంస్థానము వెనుకంజ తొలుచుండుటకిక వీలులేదు బరోడా సంస్థానము

2 వ పేజీ చూడుడు

జావా, సుమత్రాల్లో రిపబ్లిక్ అధికారం

గుర్తించడానికి డచ్చి ప్రభుత్వంవారి సంసిద్ధత

బటేవియా, సెప్టెంబర్ 21: జావా, సుమిత్రా రెండుచోట్లా వాస్తవఅధికారం మరీర్ ప్రభుత్వం చేతులలోనే ఉన్నదని గుర్తించడానికి తాము సిద్ధమేనని డచ్చి ప్రతినిధివర్గంవారు ఇండోనీషియా రిపబ్లిక్ అధికారులకు లోపాయికారీగా తెలియచేసినట్లు బాగా నమ్మదగిన ఒక వ్యక్తి ద్వారా అమెరికా అసోసియేటెడ్ ప్రెస్‌కు తెలియవచ్చింది.

డచ్చి వలసశాఖమంత్రి డాక్టర్ విలియం పెర్మాహరన్, డచ్చి తూర్పు ఇండియాదీవుల లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ డాక్టర్ హ్యూబర్టస్‌వాన్‌మూక్ ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వవిదేశాంగమంత్రి డాక్టర్ సోదార్శకో ఇవ్వాళ వాన్‌మూక్ ఇంట్లో ఒక గంటన్నరసేపు ప్రాథమిక సంభాషణలు జరిపిన సందర్భంలో పై సూచన చేయబడింది.

పరిష్కారానికి లోగడ జరిగిన ప్రయత్నాల సందర్భంలో డచ్చివారు సూచించిందల్లా జావామీద రిపబ్లిక్‌కు అధికారం ఉన్నదని గుర్తిస్తామని మాత్రమే. రిపబ్లిక్‌లో భవిష్యదార్థిక, సైనిక సంబంధ బాంధవ్యాలవిషయంలో తమ అభిప్రాయాలేమిటో డచ్చివారు ఇండోనీషియన్లకు ఇంకా సూచించలేదు.

ఇదిట్లావుండగా, డాక్టర్ సోదార్శకో డచ్చి, ఇండోనీషియా ప్రతినిధులు సమావేశము యేందుకు స్థల, కాలనిర్ణయంచేయవలసిందని ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమీషనర్ లార్డ్ కిల్లెరాన్‌కు తాను రేపు ఉత్తరం రాయనున్నట్లు తెలియచేశాడు. సమావేశం బహుశా వచ్చేవారం ప్రారంభంలో జరుగవచ్చునని ఆయన సూచించాడు.

ఉభయపక్షాలచేత మధ్యవర్తిగా కోరబడిన లార్డు కిల్లెరాన్ ఇవ్వాళ బటేవియా చేరాడు. యుద్ధవిరమణ, డచ్చి నిర్బంధితుల తరలింపు మొదలైన ప్రాథమిక సమస్యలు పరిష్కారమై పోయాయి.

పత్రికారచన తరిఫీదు

1946 అక్టోబర్ 1-వ తేదీనుండి, మద్రాసునందు, ఇంగ్లీషున పత్రికారచనతరిఫీదుకు తరగతులు ప్రారంభించబడును. రిపోర్టింగు, సబ్‌ఎడిటింగు యీ ప్రణాళికలో చేరియున్నవి. ఇది ఆరునెలల కాలమువట్టును. ఇరువదిమంది విద్యార్థులకుమాత్రమే ప్రవేశ మొసంగబడును. ఈ తరగతుల నిర్వహణమంతయు శ్రీ కోటంరాజు రామారావుగారి అధ్వర్యమున జరుగును. అర్హులైన విద్యార్థులకు కనీసము పది స్కాలరుషిప్పులు ఈయబడును. తర్ఫీదు పూర్తియైన తరువాత బాగా అరితేరినవారికి పత్రికా సంపాదకసంఘమువారు నిర్ణయించిన ప్రమాణానుగుణముగా నుద్యోగము లీయబడును. వివరములకు.

మేనేజర్,
శుభోదయ పబ్లికేషన్సు, లిమిటెడ్,
ఎం. పి. సి. బ్యాంక్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడు, మద్రాసు.

ప్రకటన

కాల్వేటినగరం, తడుకు, కాళహస్తి పోలింగర్ వద్ద జరుగునని ప్రకటించిన వేలములు గవర్నమెంటు వేలందారులైన చారి అండ్ కంపెనీ వారిచే వాయిదా వేయబడినవి.

వేలం జ్ఞప్తికము

డిప్యూటి ఆర్. సి (డి) మద్రాసు వారి ఇక్విస్ట్రేషన్ క్రింద గవర్నమెంటు వేలముదారులైన వారి అండ్ కంపెనీ వారిచే క్రోంపేట, రాయల్ సేవీ స్టోర్సు డిపోవద్ద మిగిలివున్న స్టోరులు 1946 అక్టోబరు 1, 2 తేదీలలో వ్రేదయము 10 గంటలకు అమ్మబడును.

నోటీసు

జ్యూపిటర్ జనరల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్., బొంబాయి.

వుగ్గిలం బాలవీరయ్యగారి 12107 సంబరుగల జీవితభీమా పట్టాపోయినట్లు తెలియచేయబడినందున నేటినుండి నెల రోజులలోపుగా యీ క్రిందివారికి ఎట్టి ఆక్షేపణయు చేయబడనియెడల డూప్లికేట్ పట్టాయివ్వబడును.

ఇంపీరియల్ బ్యాంకు బిల్డింగ్సు, బొంబాయి, 18-9-46. } E. S. JOEL, General Manager.

నోటీసు

హిందూపూర్ వెజిటబుల్ ఆయిల్సు అండ్ రిఫైనరీస్ లిమిటెడ్, హిందూపూరు.

క్రింపెనవారి "ఫ్యాక్టరీ, ఆఫీసులు, ఇతరకట్టడములు" కట్టుటకుగాను టెండర్లు తీసికొను ఆఖరు తేదీ 1946 అక్టోబరు 1-వ తేదివరకు హెచ్చింపబడినది. టెండర్లు 1946 అక్టోబరు 2-వ తేదిన ఉదయం 11 గంటలకు తెరువబడును.

హిందూపూర్ 18-9-46 | డి. వి. సెట్టి అండుకో, మేనేజింగు ఏజెంట్లు.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజు కోర్టు

దావా నెం. 1908 ఆఫ్ 1946

వాది కే. వి. రాజన్.

ప్రతివాది ఓబులురెడ్డి కి.

నీవు 26-6-43 తేదీ వ్రాసియిచ్చిన ప్రోనోటు బాకీ రు 94.7-6 లు ఖర్చులతో దావాటుకొనుటకు వేయబడిన పైదావా 28-9-46 ఉ 10.45 గం॥ కు వ్యూని జడ్జిగారి యెదుట వాయిదా వేయబడినది. ఆరోజున నీవుహాజరు కానిచో దావానీ పర్యవసానమున పరిష్కరింపబడును.

23. లా-చేంబర్సు హైకోర్టు మద్రాసు | ఏ. రామకృష్ణయ్యర్, వాదిలరఫు అడ్వకేటు.

కావలెను

శ్రీకాకుళం మున్సిపాలిటి

శ్రీకాకుళం మున్సిపల్ హైస్కూలులో యీ దిగువ వుదహరించిన వుపాధ్యాయ పదవులకు తే 4-10-1946 దీలోగా తగు యోగ్యతలు కలిగినవారు కమీషనరుగారికి దరఖాస్తులు పంపుకొనవచ్చును.

- స్కేలు 65-5/2-100 + 18 కరవుభత్యం. ట్రెయినింగుకాని వారికి రూ. 50/- + 18 కరవుభత్యం.
(1) ఒక సీనియర్ సెక్షన్ బి. యిడి. 1947 సం॥ ఏప్రియల్ నెలాఖరువరకు.
(2) ఒక ఫీజిక్సు బి యిడి. డిటో
(3) ఒక లెక్కలు బి. యిడి. రెండు నెలలుమాత్రము పనిచేయుటకు.

మున్సిపల్ ఆఫీసు, శ్రీకాకుళం, తే 17-9-1946. | టి. సత్యనారాయణ, కమీషనరు.

ఆతంకనిగ్రహ మాత్రలు

సుప్రసిద్ధమైన ఇండియన్ టానిక్. బలము, దార్ఢ్యము, ధాతుపుష్టికి యీ మాత్రలు దివ్యమైనవి. 32 మాత్రల డబ్బి ఖరీదు రు. 1—4—0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ, 26, బ్రాడ్వే, మద్రాసు.

దొరకు చోట్లు:
1. శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పిఠాపురం, కాకినాడ
2. ఆనంద్ ఫార్మసీ, మదనపల్లి.
3. ఎం. వెంకటరాయుడు, నాదెండ్ల, కాకినాడ.

మీకు రక్షణ కలదు

ప్రధాని ప్రకాశంగారు

శాసనసభ్యుల మెమొరాండంగురించి తెలీదట

ఢిల్లీలో చేయదలచిన పనులవివరణ

బెజవాడ, సెప్టెంబరు 21 మద్రాసు ప్రధాని, టంగుటూరి ప్రకాశంగారు ఇవాళ సాయంత్రం ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడ మీదుగా, ఎ. ఐ. సి. సి. సమావేశానికి వెళ్లారు. కేంద్రప్రభుత్వ ఆహారసభ్యుని కూడా కలుసుకొంటారు. వీరి వెంట ఆహారశాఖాడైరక్టరు పి. వి. సుబ్బారావుగారు కూడా ఉన్నారు. ఆహారమంత్రి రాఘవ మీనన్‌గారు నిన్నసాయంత్రమే ఇటు ఢిల్లీ వెళ్లారు. కేంద్రంలో తాత్కాలిక జాతీయప్రభుత్వం ఏర్పడబట్టి, వరితినని దేశాలైన మధ్యపరగణా పంజాబులలో అధికంగా ఉన్న వరిధాన్యాన్ని మనకు సులువుగా తెప్పించుకోవచ్చునని విదేశాల నుంచి దక్షిణాదికి దిగుమతి అవుతూన్న గోధుమను, ఆధాన్యం తక్కువైన పరగణాలకు బదులు పంపించవచ్చునని మద్రాసుప్రభుత్వం ఆశిస్తుందని చెప్పారు. పూర్వపు కేంద్రప్రభుత్వ శాఖవారు, ఈ సలహాను తోసేస్తూ, యుద్ధం ముగిసినా ఇంతపెద్దపెట్టున రవాణాలకు జాగన్లు అందుబాటులో లేవని సాకు చెప్పుకొన్నారు.

మద్రాసు శాసనసభాసభ్యుల, అంతర్యాగౌరవాలను, చూరగొనే టట్టుగా మద్రాసు మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చేయవలసిందిగా శాసనసభ్యులు కాంగ్రెసు హైకమాండుకు మెమోరాండం పెట్టుకొన్నట్టుగా పత్రికా సముఖాన్ని వెలువడుతూన్న వార్తనుగురించి ప్రకాశంగారి నడుగగా, తను ఇప్పుడు చెప్పవలసిందేమీ లేదని చెప్పారు. మా విలేకరితో మంత్రి అవినాశలింగంగారు తనకూ ఈ వార్త కొత్తగానే ఉందన్నారు. మద్రాసుమంత్రివర్గంలో మార్పులు లేవలసిందని, 121 మంది సభ్యులు, హైకమాండుకు మెమోరాండం పంపినట్టు తెలుస్తుంది.

ఇది కాంగ్రెసు హైకమాండులో విశ్వాసం ప్రకటించటం తప్ప, ప్రకాశం మంత్రివర్గంపై విశ్వాసరాహిత్యం కాదని, బాధ్యతాయుతులైన కాంగ్రెసువారను కొంటున్నారు. ఈ కదలికతో చిత్రవిచిత్రపు పరిణామాలు ఢిల్లీలో బయలుదేరవచ్చునని అనుకొంటున్నారు.

బెజవాడలో విద్యాశాఖమంత్రి కార్యక్రమం

బెజవాడ, సెప్టెంబరు 21 విద్యాశాఖామంత్రులు గౌ॥ శ్రీ అవినాశలింగం చెట్టియార్, నిన్నరాత్రి ఇక్కడకువచ్చి, ఇవాళ సాయంత్రం, గ్రాండుట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెళ్లారు.

ఈరోజున మంత్రిగారు, చాలా విద్యాసంస్థలను, ప్రభుత్వ చేతిశాగితపు పథకాలుయాన్ని సందర్శించారు.

బెజవాడ మ్యునిసిపల్ హైస్కూల్ విద్యార్థులను సంబోధిస్తూ అవినాశలింగంగారు, విద్యార్థులు రాజకీయాలకు వైదొలగి చదువులమీద శ్రద్ధ పెంచుకోవలసిరిదని సలహా నిచ్చారు.

అంతకుపూర్వం ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలుయాజమాన్యాల సంఘమువారు, తమ జీతాలు, సెలవులు, మొదలైనవాట్లలో గల బాధలను తెలుపుకొంటూ త్వరలో నివారింపవలసిందిగా వినతిపత్రం అందచేసుకొన్నారు.

కాంగ్రెసు సేవాసంఘ సభ్యులుగా చేరండి

కడిరిశాలూకా కాంగ్రెసు సేవాసంఘం జిల్లాఆర్గనైజరు కే. వి. రామకృష్ణ, ఎమ్. ఏ. బి. ఎల్. గారిట్లు వ్రాయుచున్నారు:

ప్రతి రిజిస్ట్రేషన్ ఫీర్కాకు ఒక సభ్యుని యేర్పాటు చేయుటకు రాష్ట్రకాంగ్రెసు ఆనంతపురం జిల్లాలో ధర్మవరం, కదిరి, పెనుగొండ, హిందూపురం, మడకసిరా తాలూకాలకు నన్ను ఆర్గనైజరుగా నియమించింది. యీనెల ఆఖరులోగా క్రింద కనిన నా అడ్రెసుకు దరఖాస్తులు పంపగోరిన. వచ్చే దరఖాస్తులలో ఫీర్కాకు ఒకరిని రాష్ట్రకాంగ్రెసు యెన్నుకొంటుంది. ప్రతివర్కరు మొదటి మూడు మాసాలు పుచితంగా పనిచేయవలెను. పోస్టుఖర్చుకు మాత్రము నెలకు అయిదు రూపాయలు యిస్తారు. ప్రతి సభ్యుడు తాను కాంగ్రెసు విషయమై చేసిన ప్రచారము, సేవలపరించి ఆర్గనైజరు ద్వారా రాష్ట్రకాంగ్రెసుకు పక్షమున కొకయూరి రిపోర్టుపంపుతూ డైరీ వ్రాయవలెను. మూడుమాసము లైనతర్వాత ఖాయము చేయబడిన పథ్యనికి గౌరవవేతనము నెలకు 35-0-0 రూపాయలు దాకా యివ్వబడును. గౌరవసభ్యులు చేరవచ్చును. వివరాలు వ్రాసినంతట తెల్పబడును. దరఖాస్తులు మాసాంతములోగా పంపవలెను.

చరఖా జయంతి

గాంధిజీ సూచనలు

అహమ్మదాబాదు, సెప్టెంబరు 22: "స్వాతంత్ర్యమునకును, అహింసకునుచిహ్నమగు రాట్నచక్ర మృదుమధుర నిస్వనము ప్రతి గృహములోను వీనులింపుగా వినబడినప్పుడే మనము చరఖాజయంతిని పరిగా జరిపినవారమగుదుము" అని నేటి హరిజన పత్రికలో 'చరఖాజయంతి' అను శీర్షికను గాంధిమహాత్ముడు ఒక వ్యాసము వ్రాయుచున్నాడు:

'చరఖాజయంతి నా జన్మదినము ఒకే సమయమున వచ్చుచున్నవి. ఐనప్పటికి చరఖాజయంతి గాంధిజయంతికాదు. దీనికి కారణము స్పష్టమే. పూర్వకాలములో చరఖాకును స్వాతంత్ర్యమునకును యెట్టి సంబంధమూ లేకుండెను. అస్వతంత్రత కది చిహ్నముగా నుండెనని చెప్పినను చెప్పవచ్చును. ఒకరొట్టెయొక్క కోసము బీదస్త్రీలు నూలు వడకవలసినవారైరి. ఆనాటి ప్రభుత్వము వారిముఖమున పారవేయు గర్వలు వారికి లభ్యమగుచుండెను. నా చిన్నతనములో రాజకోట భక్తూర్ సాహెబు ఒకానొకరోజున బీదలలో అక్షరాల ద్రవ్యము పెదజల్లుచుండిన దృశ్యము నా కిప్పటికిని జ్ఞాపకమున్నది. ఈ హేతువుకను నేను పంతొమ్మిదితో చూచుచుంటిని. పూర్వకాలములో బీదలయెదుట కొన్నిగవ్వలెట్లు పారవేయుచుండిరో, ఆ గవ్వలను వారెట్లు దురాశతో యేరుకొనుచుండిరో నా మనస్సులో ఊహించుకొనగలను.

చరఖాను స్వాతంత్ర్యచిహ్నముగా భావింపవలెను

బీదదేశ భారతదేశము విదేశీయుల పట్టునుండి విముక్తము కావలసిన యెడల భారతీయులు రాట్నచక్రమును, చేతితో వడికిన నూలును బానిసత్వచిహ్నముగా గాక, స్వాతంత్ర్య చిహ్నముగా నెంచవలెనను భావము 1908 సం॥లో ద. ఆఫ్రికాలో నాకు కలిగెను. దానివల్ల మనకు మృష్టాన్నము గూడ చేకూరవలెను. ఈ సత్యమును శ్రీ నారాయణదాస్ గంధి గ్రహించుటకంతకాలమైనా పట్టలేదు. ఈ కారణము చేత చరఖాజయంతి నిజకృత్యమును ఆయన గ్రహించెను. నా జన్మదినమునకును, చరఖాజయంతికిని సంబంధ మేర్పడుటకు పూర్వము నాకు తెలిసినంతవరకు నా జన్మదినోత్సవము లేన్నడును జరుపబడియుండలేదు. నాకు బాగా ప్రసిద్ధి కలిగిన ద. ఆఫ్రికాలో నా జన్మదినమును గుర్తించినవారే లేకపోయిరి. నా జన్మదినమును చరఖాజయంతితో జోడించిన దిచ్చట నే. నేను పుట్టిన ఆంగ్ల తేదీ కూడ ఈ ఉత్సవములతో చేర్చబడినది. కనుక ఈ సంవత్సరము జయంతి వారమును 1946 సం॥ సెప్టెంబరు 22 తేదీ నుండి అక్టోబరు 2 తేదీ వరకు జరుపబడుచున్నది. ఈ ఉత్సవములను జరుపుటలో నారాయణదాస్ గాంధిగారు ప్రధాన పాత్ర వహించియున్నారు. ఈ వ్యాసము నేను వ్రాయుచున్న సమయమున ఉత్సవ దినములు స్మృతి పథములోనికి వచ్చుచున్నవి. ఐనప్పటికి, నా అభిప్రాయములో స్వాతంత్ర్యమునకును, అహింసకును చిహ్నమగు రాట్నచక్ర మృదుమధుర నిస్వనము ప్రతి గృహములోనూ వీనుల కింపుగా వినబడునప్పుడే ఈ ఉత్సవములు సరిగా జరుపబడిన వగును.' స్వల్ప బత్తెమునకై కొద్దిమందిది, ఒక కోటిమంది యైనప్పటికి నూలు వడికినయెడల ఈ ఉత్సవములు వారికేమి ప్రయోజనముగా నుండును? మనమేమి సాధించినవారమగుదుము. నిరంకుశ పరిపాలనలో గూడ యిట్లు జరుగవచ్చునా గదా? పెట్టుబడిదారీ పద్ధతి ప్రబలముగా నున్న తావులన్నిటి యందును యిది మనకు కనబడుచునే యున్నది.

కూలిరూపమున బీదలకు పంచిపెట్టబడుచున్న ధర్మము కోటీశ్వరులకు పుష్టినొసంగుచున్నది.

ఈ ఉత్సవములు యెప్పుడు నిజముగా ప్రయోజనకరముగా నుండునవగా భగవంతుని దృష్టిలో అందరు సమానమని ధనికులు బీదలు అందరు గ్రహించవలెను. ప్రతివాడు ధనికుడైనను సరే, బీద వాడైనను సరే తన కాయకష్టమువల్ల జీవించవలెనని అందరు గ్రహించవలెను. అందరి స్వాతంత్ర్యము తుపాకులవల్లను, నుంచుగుండు సామగ్రివల్లను గాక చేనూలు కండెలను గుండ్లచే అనగా దౌర్జన్యముచే గాక దౌర్జన్యరాహిత్యముచే రక్షింపబడునని ప్రతివాడు గ్రహింపవలెను. అందరు ఈ విషయములను గ్రహించినప్పుడే ఈ ఉత్సవములు సార్థకములగును.

ఈనాటి ప్రపంచ వాతావరణమును మనము విచారించినయెడల యిది పరిహాసాస్పదముగా కనబడవచ్చును. కాని లోతుగా వాలోచించినయెడల యిది సత్యమని నిత్యసత్యమని మనకు తెలియగలదు. ప్రస్తుత సమయమున జవాహరలాల్ నెహ్రూగారును, రాట్నచక్రములో సంపూర్ణ భక్తివిశ్వాసములు కల యితరులను తమ విశ్వాసము ద్వారా ఈ విషయమును ప్రపంచమునకు చాటబ్రయత్నించుచున్నారు. అందరు ఈవిషయమును గ్రహించి భక్తివిశ్వాస ప్రచారకులను ఈ వర్కర్లను యెట్టి భావమానసేంచి యున్నదో అట్టి భావమునే ఈజయంతి ఉత్సవములను జరిపెదరుగాక!" అని మహాత్ముడు వ్రాయుచున్నాడు. అ. ప్రె.

కేంద్రప్రభుత్వ కొత్త ఏర్పాట్లు

(1 పేజీ తరువాయి)

ప్రతి అవరాష్ట్రమూ మంత్రులందరూ సమావేశమై వివిధశాఖలకు చెందిన సమస్యలను గురించి చర్చించుకొని, నిర్ణయానికి రావడం జరుగుతున్నది. ప్రతి మంత్రి తన బాధ్యతలను నిర్వహించడంలో ఏదైనా గడ్డు సమస్యను ఎదుర్కొన్నట్లయితే, మంత్రివర్గ సమావేశాలలో దాన్ని గురించి మిగతా మంత్రులందరితోనూ సంప్రతించి సమగ్రంగా పరిశీలించి ఒకనిర్ణయానికివచ్చి దాన్ని పరిష్కరించుకోవడమవుతున్నది.

ఇంతేకాక, ప్రస్తుతం 'కో ఆర్డినేషన్ కమిటీ,' ఆహారకమిటీ, 'వార్ ఎకానమి' కమిటీ అనే మూడు ప్రత్యేక సంఘాలు సైతం పనిచేస్తున్నవి. వీటిలో కేంద్ర మంత్రులే సభ్యులు. ఈ మూడింటిలో ముఖ్యమైనది. కో-ఆర్డినేషన్ కమిటీ. ఆచరణలో దీన్ని ఛాయామంత్రివర్గమనే చెప్పవచ్చు. ఇటీవల కూడా వైస్రాయే ఈ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశాలకు అధ్యక్షత వహిస్తుండేవాడు. మిగతా మంత్రులందరికీ ఈ కమిటీ ద్వారానే విషయాలన్నీ తెలుస్తుండేవి.

కొత్తగా నియమితులైన మంత్రివర్గ కార్యదర్శులుకూడా తన కార్యాలయాన్ని ఎనిమిదిశాఖలుగా విభజించాడు. ఇవి: 1. గవర్నమెంటు మెషినరీ కమిటీ, 2. ఎక్స్‌టర్నల్ ఎకనమిక్స్ కమిటీ, 3. పారిశ్రామిక తగాదాల కమిటీ, 4. ఎకానమిక్ అడ్వయిజరీకమిటీ, 5. ఇంటర్ డిపార్టుమెంటల్ స్క్రీనింగ్ కమిటీ, 6. కంట్రోల్స్ కమిటీ, 7. డెవలెప్‌మెంట్ బోర్డు, 8. డిస్పోజల్స్‌బోర్డు.

ఎక్స్‌టర్నల్ ఎకనమిక్స్‌కమిటీ భారతదేశ ఆర్థికసౌష్టవాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎగుమతి వ్యాపారసమస్యలనుగురించి జాగ్రత్తగా ఆలోచిస్తుంటుంది. ఇంటర్ డిపార్టుమెంటల్ కమిటీకూడా ఎక్స్‌టర్నల్ ఎకనమిక్స్ కమిటీకి అండగావుండి సోదరసంఘంగా పనిచేస్తుంది. బ్రిటన్, మొదలైన విదేశసామగ్రిని భారతదేశానికి రప్పించేటందుకు ఇంటర్నల్ డిపార్టుమెంటల్ కమిటీ కృషిచేస్తుంది. ప్లానింగ్ డెవలెప్‌మెంటుశాఖ స్థానే డెవలెప్‌మెంటు బోర్డు బాధ్యతలను నిర్వహిస్తుంటుంది. పారిశ్రామిక తగాదాల పరిష్కారసంఘం వారు కార్మికసమస్యల విషయమై మంత్రివర్గానికి యెప్పటికప్పుడు సలహా ఇచ్చి సహాయపడుతుంటారు.

వివిధశాఖల కార్యదర్శులు ఈ 8 సంఘాలలో సభ్యులు. హెచ్చి. ఎస్. పటేల్‌గారి అధ్యక్షతన పనిజేసే కేబినెట్ సెక్రటేరియెట్ ఈ ఎనిమిది కమిటీలనూ అవసరమైనప్పుడల్లా సమావేశపరిచి, సలహాలుఇస్తు, విషయాలను సేకరిస్తుంటుంది.

ఏదైనా ముఖ్యమైన సమస్య ఏర్పడినప్పుడు, ప్రజాబాంధవు మన్నించి అధికార వర్గాలలో అనవసరపు జాప్యం జరగకుండా, వివిధశాఖలు శీఘ్రనిర్ణయాలకు రావడానికి వీలుగా ఈ కమిటీలు మంత్రివర్గానికి సహాయపడవలసి వుంటుంది. మంత్రివర్గ సెక్రటేరియెట్‌కు ఏవిధమైన పరిపాలనా బాధ్యతలూ లేవనీ, మంత్రులకు అవసరమైన సమస్త విషయాలను సంగ్రహించి నివేదించడమే ఈ కమిటీ బాధ్యతఅనీ తెలుస్తున్నది. ఇంతకుమించిన బాధ్యతలకు ఇది పూనుకోనక్కరలేదు. సక్రమ పరిపాలనా నిర్వహణంలో అనవసరంగా ఎట్టి ఆలస్యమూ జరుగకూడదన్నదే కేంద్ర జాతీయ మంత్రివర్గ అభిమతం. ఇవన్నీ తదనుగుణంగా జరిగినవేర్పాట్లే.

వివిధశాఖల కార్యదర్శులు తరుచూ కలుసుకొంటూ, ఇతరుల ఇబ్బందులను గమనిస్తూ విషయ సేకరణకు పూనుకున్నట్లయితే, ఆయా శాఖలలో ఇప్పటివరకూ పాతుకుపోయిన పాత సాంప్రదాయికత్వాన్ని అరికట్టడానికి వీలుంటుందని మంత్రుల అభిప్రాయం.

ప్రస్తుతం ఏర్పడిన కేబినెట్ సెక్రటేరియెట్ ఉపయోగం ఇప్పటికే బాగా స్పష్టపడింది. కేంద్రంలో బాధ్యతాయుత ప్రభుత్వం నెలకొనిన ప్రథమదశలో ఈ సెక్రటేరియెట్ కార్యాలయ ప్రయోజనం కూడా ఎక్కువగా దోతకమవుతుందని భావించవచ్చు.

ఏ.ఐ.సి.సి. సమావేశం

(1 పేజీ తరువాయి)

విజ్ఞాపించబడింది. ఏ. ఐ. సి. సి. సమావేశంలో వీటిని పురస్కరించుకొని తీవ్రమైన ఉపన్యాసాలు కూడా జరగవచ్చును; అయినప్పటికీ శాంతాత్మక ప్రభుత్వస్థాపనా నిర్ణయమును ఆమోదిస్తూనే అత్యధిక సంఖ్యాకులు వోటు చేస్తారని దృఢంగా విశ్వసిస్తున్నారు.

సమావేశంలో చర్చకు రాగల రెండవ అంశము కాంగ్రెసు అధ్యక్షత. తనపక్షమున కాంగ్రెసు ప్రసక్తమైన విషయము అయినప్పటికీ, దీన్నిగురించి కూడా రాష్ట్రపతే మాట్లాడతాడని అనుకుంటున్నారు. ఢిల్లీలో మూడువారాల క్రితం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ విషయమును గురించి లోగడనే చాలా దూరం చర్చించడమైనది. అయినప్పటికీ ఈ విషయాన్నే మళ్లీ ఇవాళటి సమావేశంలో కూడా ఎత్తుకుని దీనిని ఒక కొత్తదృక్పథం నుంచి ఆలోచించారని తెలుస్తున్నది. ఏ. ఐ. సి. సి. నే అధ్యక్షుణ్ణి ఎన్నుకోమని కోరడం అత్యవసర పరిస్థితులలో అనుసరించవలసిన పద్ధతిఅనీ, ఈ పద్ధతి ప్రస్తుత పరిస్థితికి వర్తించదనీ, కాంగ్రెసు మహాసభ సమావేశమవడానికి ఇంకా రెండు నెలల గడువు ఉన్నది కాబట్టి, అధ్యక్షుని ఎన్నికకు సాధారణ విధానముసే అనుసరించవలెననీ సభ్యులు తలపోసినట్లు తెలుస్తున్నది. అయితే కార్యవర్గమువారు ఈ విషయమై అంత్యనిర్ణయానికిరాలేదు.

ప్రభుత్వసభ్యులు కార్యవర్గసభ్యులుగా ఉండవచ్చునా అన్నది మూడో విషయము. కాంగ్రెసు కార్యవర్గమువారు దీనినిగురించి ఏకతూర్పర్వమే ఒకతూరి చర్చించి ఉన్నారు. కమిటీవారు ఏ. ఐ. సి. సి. సభ్యులు దాఖలు చేసిన తీర్మానాలను రేపటి సమావేశంలో పరిశీలించి ఏవి ప్రతిపాదనయోగ్యమైనవీ నిర్ణయించవచ్చును. గాంధీమహాత్ముడున్నూ, అనుచరబృందమున్నూ, సెప్టెంబరు 26 వ తేదీన సేవాగ్రామ్‌కు బయలుదేరవచ్చును. నేటి సమావేశానికి కార్యవర్గ సభ్యుల హోదాలోగాని, ప్రత్యేకాహ్వానం మీదట గాని హాజరైనవారు వీరు:—గాంధీమహాత్ముడు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేలు, డా॥ రాజేంద్రప్రసాద్, పండిట్ గోవిందవల్లభ్ పంత్; శ్రీ. రాజగోపాలాచారి; రాఫీఅహ్మద్ కిద్వాయ్; శ్రీమతి కమలాదేవి; ఫఖ్రుద్దీన్ అహ్మద్; సర్దార్ ప్రతాప్‌సింగ్; డా॥ కేస్కార్; మృదులాబెన్ సారాభాయ్; శ్రీ శరచ్చంద్రబోస్; ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్; శ్రీమతి సరోజినీ; డా॥ పట్టాభి సీతారామయ్య; శ్రీ శంకర్‌రావ్ దేవ్; డా॥ ప్రఫుల్లఘోష్; జే. బి. కృపలాని; హరికృష్ణ మెహతాబ్; జగ్జీవన్‌రామ్; జయప్రకాశ్ నారాయణ్.

నేటి కార్యవర్గసమావేశం సాయంత్రం 6 గంటలకు సమాప్తమైంది. కార్యవర్గము గాంధిజీ బసలో మళ్లీ రేపు మధ్యాహ్నం 2 గం. 30 నిముషములకు సమావేశమౌతుంది.

రామ్‌జాస్ కాలేజీభవనంలో ఏర్పాటు చేసిన ఏ. ఐ. సి. సి. కార్యాలయం పని ప్రారంభించిందనీ, ఏ. ఐ. సి. సి. సమావేశం ఢిల్లీలో రామ్జాస్ కాలేజీభవనమందు సెప్టెంబరు 23 వ తేదీ సోమవారంనాడు మధ్యాహ్నం 2 గం. 30 నిముషాలకు ప్రారంభమౌతుందనీ, కార్యదర్శి ప్రకటించాడు.

పట్టాభిగారి హెచ్చరిక

(1 పేజీ తరువాయి)

కొంత పూర్వప్రతిష్ఠా గౌరవముతో కాలము గడుపు చున్నది. కాని ఇకముందు కొత్త సంస్కార వికాసమును కొంత చూపవలసియున్నది. ఈ లోపుగా చిన్న చిన్న స్వదేశసంస్థానములు వేగంగా పురోగమించుచున్నవి. చిన్న సంస్థానములకేకము కూటములుగా సమ్మేళనమగుచున్నవి. కనుక భారతదేశ స్వాతంత్ర్యోద్యమము నందు సంస్థానాధీశు లితరుల ప్రాబల్యమును పలుకుబడిని ప్రదర్శించగలరని యూహించుట కవకాశములు కలవు.

సంస్థాన ప్రజామండలి

సంస్థాన ప్రజామండలి ప్రతిష్ఠా గౌరవములందును వ్యవహార బాధ్యతయందును కాంగ్రెసు మహాసభతో సమఉజ్జీగా ఉంటూఉన్నది. కొత్త కేంద్ర ప్రభుత్వం వేగంగా ముందంజవేస్తోంది. సంస్థానాధీశులు సుందరమనం ఫాగిస్తున్నారు. ఈ గండంటికీ మధ్యనున్న సంస్థాన ప్రజామండలి మహాసభ ఆయా సంస్థానములలోని ప్రజలను కట్టుదిట్టము చేయుటకు ఎక్కువదీక్ష వహించవలసియున్నది. ఇటీవల యీ ప్రజామండలి యొక్క వ్యవహార బాధ్యతలు పలువిధములుగా విస్తరించినవి. అందుచేత ఆశేక సంస్థానములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకై కేంద్ర సంస్థపూనుకొనవలసి వచ్చినది. దేశములోని రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగిపోయి కార్యకలాపము కదుపవేగముగా సాగుచున్నది. సంస్థానాధీశుల రాజకీయులన్నియు పురాతన వస్తువులవలె పూజించి చిత్రవస్తుశాలలో భద్రపరచి ఉంచదగినవేగాని యీ కాలానికి అక్కరకు వచ్చేవికావు. కాని, నేటి చిత్రవస్తుశాలాధికారి ఆ ప్రాత రాజ్యాధిపత్యములకే నూతన వికాసమును కల్పించగలడు. ఈ సంస్థానాధిపతులు సత్వరంగా సంశయరహితంగా ప్రజాబాహుళ్యతాయుత ప్రభుత్వ ధర్మమును ప్రవర్తింపజేయుటవల్లనే వారు తమ రాజ్యాధిపత్యములను నిలుపవెట్టుకొని గౌరవ ప్రాభవములతో ప్రకాశించగలరు.

కాశ్మీర సంస్థానములో ప్రజాసంక్షోభము తీవ్రరూపమును దాల్చినది. ఈసంక్షోభమును శాంతింప జేయవలెనంటే, కాశ్మీర దర్బారు తనకు పొరుమభంగమగుననే సంకోచము లేకుండా మేకు అడ్డుల్లాను వెంటనే విడుదల చేయవలెను. రాజకీయ వ్యవహార సమస్యలలో చాలా లోతుపాతులు ఉంటాయి. బహువిధ అంతరార్థము లుండగలవు కనుక, పగసాధింపవలెనే కక్షతో వ్యవహరించుటవల్ల రాజ్యాంగ సమస్యలు పరిష్కరింప బడజాలవు. కాశ్మీరులో యీ వరకూ 18,000 వరకు జరిమానాల రూపంగా విద్యార్థులవద్ద నుండి వసూలు చేయబడెను. కొన్ని సందర్భములలో ఒక్కొక్క విద్యార్థికి రూ. 100 చొ॥ కూడా జరిమానా విధింపబడెను. 150 మంది నిర్బంధితులు ఇంకా, జెయిల్లలో నున్నారు. మొత్తము 1200 మంది అరెస్టు చేయబడిరి. వారిలో 700 మందికి శిక్షలు విధింపబడెను. ఇదంతా ఉత్సాహకరమైన గాథగా లేదు. ప్రజానాయక ప్రముఖులను జెయిల్లలో బంధించుటవల్ల ప్రయోజనం లేదు. బ్రిటిషు ప్రభుత్వము కూడా ఇదే రీతిగా కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులను మూడేండ్లు చెరసాలలో బంధించి ఉంచి చివరకు వారి చేతులలోనే అధికారమును ఒప్పగించింది.

సంస్థానాల సంప్రతింపు కమిటీ

రాజ్యాంగపరిమత్తులో సంస్థానాలకు ఏ విధమైన ప్రాతినిధ్యముండవలెనో సంప్రతించుటకై సంస్థానాలతరఫున రాయబారములు సంప్రతింపుకు జరుపుటకై ఒక సంప్రతింపు కమిటీ ఏర్పాటుచేయబడినది. ఈ సంప్రతింపు కమిటీని ఏర్పాటుచేయుటలో అవలంబించిన పద్ధతి చాలా అన్యాయముగా నున్నది. అదిన్నిగాక యీ సంప్రతింపుకమిటీ నియామకమును గూర్చి చెప్పబడిన మాటలకును చేసినపనులకున్నూ చాలా వ్యత్యాసమున్నది. ఈ అసంబద్ధ చర్యలను గర్హించి వెల్లడిచేయగోరుచున్నాము.

మే నెల 17 తేదీని ఇండియా కార్యదర్శి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు, ఈ క్రిందిరీతిగా చెప్పెనని ప్రకటింపబడెను.

"అన్నిపక్షముల వారితోను సమాలోచించిన పిమ్మటనే యీ సంప్రతింపు కమిటీ ఏర్పాటు చేయబడును."

కాని, సంస్థానప్రజల తరఫున అధికార ప్రమాణముతో మాట్లాడగల సంస్థాన ప్రజామండలి సభ వారితో సమాలోచన చేసియుండలేదు. నైస్రాయితో గాని, నరేంద్రమండలితో గాని సమాలోచన చేసినంత మాత్రమున యీ సంప్రతింపు కమిటీ నియామకమునకు సంబంధించిన అన్ని పార్టీలవారితోను సమాలోచన చేసినట్లుగా భావింపవీలులేదు. సంప్రతింపు కమిటీని ఏ విధంగా ఏర్పాటు చేయవలెనో వివరిస్తూ చెప్పిన మాటలకున్నూ కార్యాచరణలో అనుసరించిన మార్గమునకున్నూ చాలా వ్యత్యాసమున్నది. సకాలంలో యీ తప్పును సరిచేసుకొనునిమిత్తమై యీ అసంబద్ధచర్యను ప్రత్యేకించి చూపించుచున్నాము.

బ్రిటిష్ రాయబార మంత్రివర్గము సంస్థానముల కుద్దేశించి చేసినప్రకటనలోని ఒక పేరాలోని వాక్యముల అర్థమును వివరీకరించుచు, పైరీతిగా ఇండియా కార్యదర్శి చెప్పియుండెను. రాజ్యాంగ పరిమత్తుయొక్క ప్రారంభ సమావేశము లందు సంస్థానాల తరఫున హాజరగుటకు సంప్రతింపు కమిటీ ఒకటి యుండవలెననియు, ఈ సంప్రతింపు కమిటీలో ఎవరెవరు ప్రతినిధులుగా నుండవలెనను విషయము సమాలోచనలవల్ల నిర్ణయము కావలెననియు ఇండియా కార్యదర్శి చెప్పియుండెను. బ్రిటిష్ రాయబార మంత్రులు చేసిన ప్రకటనలోని వాక్యములను, ఆ వాక్యములకు అర్థవివరణముగా చెప్పిన మాటలను కలిపి సమన్వయించి చూచిన యెడల, సంప్రతింపు కమిటీ అనేది దానికి సంబంధించిన అన్నిపార్టీలకు సంబంధించిన సమగ్రసంఘటిగా నుండవలెను. మరొక అర్థాంతరములేదు. 562 మంది సంస్థానాధీశులున్నారు. సంస్థాన ప్రజలు 9 కోట్ల 80 లక్షలమంది ఉన్నారు. ఈ దామాసాను బట్టి సంప్రతింపు కమిటీలో ఉభయపక్షముల ప్రాతినిధ్యముండవలెను. ఉభయపక్షములసంఖ్య వ్యత్యాసమెంతగా నున్నదో పరికించి యీ విషయమును పరిష్కరించవలెను.

రాజ్యాంగపరిమత్తు సమావేశము లారంభమైన తర్వాత ఏ ఘట్టంలో సంస్థానాలతరఫు ప్రతినిధులు యీ పరిమత్తుతో కలిసి పనిచేయవలెనన ఈ విషయమై బ్రిటిషు రాయబారమంత్రులు ఒక నిర్వచనం చేశారు. కాని, రాజ్యాంగ పరిమత్తు అనేది ముందుగా సమావే

బెంగాల్ నాగపూర్ రైల్వే

ప్రకటన

కలకత్తా, ప్రయారిటీస్ రీజియనల్ కంట్రోలరుగారిచే యీ క్రింది నిషేధములు తొలగింపబడినవనియు, అందుకు సంబంధించిన సరుకులు, అమలులో నున్న యితర నిబంధనలు, కోటాలకు లోబడి, 'బుకింగు'కు అంగీకరింపబడునవనియు ఇందుమూలముగా ప్రజలకు తెలియచేయుచుమైనది.

సరుకు	నిషేధము
సోడా బై కార్బనేట్	బెంగాలు, బీహారు మరియు, సి. పి. లలోని ఏ స్టేషను నుండియైనా, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ రైల్వేల లోని ఏ స్టేషను కైనను.
బిడ్డీస్	బి. ఎస్. రైల్వేయున్నూ, దానికి సంబంధమైన లైట్ రైల్వేస్‌లోని ఏ స్టేషను నుండియైనా, ఎం. అండ్ ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలున్నూ, వాని మీదుగా, ఏ స్టేషనకు కైననూ.
పొడిచేయబడిన ఎముకలు, బోన్‌మీల్ (Bone - Meal)	బెంగాలు, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండియైనా, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలున్నూ, వానిమీదుగా ఏ స్టేషను కైననూ.
తవుడు (Bran)	హాల్తేరుమీదుగా ఏ స్టేషనునుండి, ఏ స్టేషనుకైననూ.
కాల్చిన మూసలు	ఏ స్టేషనునుండియైనా, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలు, వాటిమీదుగా ఏ స్టేషనుకైనను.
కార్బన్ డయాక్సైడ్ Co2 Gas.	బి. ఎస్. రైల్వేయున్నూ, దానికి సంబంధించిన లైట్ రైల్వేలమీద ఏ స్టేషనునుండియైను ఎం. ఎస్. ఎం మరియు ఎస్. ఐ. రైల్వేలలోను వాటిమీదుగా ఏ స్టేషనుకు గాని. హాల్తేరుమీదుగా ఏ స్టేషనునుండి, ఏ స్టేషనుకైనను.
మెరపకాయలు	బెంగాల్, బీహార్, ఒరిస్సాలలోని ఏ స్టేషనునుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషనుకు గాని, లేక వాని మీదుగా ఏ స్టేషనుకు గాని.
పైనాపిల్లే	బి. ఎస్. రైల్వేలోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషనుకు గాని, లేక వాని మీదుగా ఏ స్టేషనుకు గాని.
సిగరెట్లు	బి. ఎస్. రైల్వేలోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషనుకు గాని, లేక వాని మీదుగా ఏ స్టేషనుకు గాని.
కోల్‌తార్ (Coal tar)	బి. ఎస్. రైల్వేలోని అన్ని స్టేషన్లనుండియున్నూ, దానికి సంబంధించిన లైట్ రైల్వేలలో అన్ని స్టేషనుల నుండియున్నూ, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద ఏ స్టేషనుకుగాని, లేక వాని మీదుగా ఏ స్టేషనుకుగాని.
నూలుతుక్కు (Cotton Waste)	ఏ స్టేషనునుండియైనను, ఎం. ఎస్. ఎం. రైల్వేలోని - లేక దానిమీదుగా ఏ స్టేషనకు గాని.
పూలగంపలు	బిలాసపూర్, సైప్‌పూర్ రైల్వేలిల్లలోని ఏ స్టేషను నుండియైనను, ఎం ఎస్.ఎం. మరియు ఎస్. ఐ రైల్వేల మీద గాని-లేక వాని మీదుగా గాని ఏ స్టేషనుకైనను
తాజా పళ్లు	బి. ఎస్. మరియు దానికి సంబంధించిన లైట్ రైల్వేల మీద ఏస్టేషనునుండి గాని-ఎం.ఎస్.ఎం.మరియుఎస్.ఐ రైల్వేలమీద గాని-లేక వానిమీదుగా ఏ స్టేషనుకుగాని.
నెయ్యి (వనస్పతి నెయ్యి పహా)	ఏ స్టేషనునుండియైనను, ఎం ఎస్.ఎం మరియు ఎస్. ఐ రైల్వేలమీద గాని-లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను.
గ్రాఫైట్	ఏ స్టేషనునుండియైనను, ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ రైల్వేలమీద గాని, వాని మీదుగా ఏ స్టేషనుకుగాని.
పేరుశెనగ	బెంగాలు, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషనునుండియైనను, ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద గాని-వాని మీదుగా ఏ స్టేషనుకైనను.
పేరుశెనగ నూనె	బి. ఎస్. ఆర్. లోని ఏ స్టేషనునుండియైనను, తీరు వానూర్, కొచ్చినులకు.
పప్పులు - ధాన్యములు	బి. ఎస్. ఆర్. లోని ఏ స్టేషను నుండియైనను, వాల్తేరు మీదుగా ఏ స్టేషనుకైనను.
గోనెసంచులు	లైట్ రైల్వేతో సహా, బి. ఎస్. ఆర్. లోని ఏ స్టేషను నుండియైనను, ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషనుకుగాని, వానిమీదుగా ఏ స్టేషనుకు గాని.
(Gur) గర్	బెంగాలు, బీహారులలోని ఏ స్టేషను నుండియైనను, వాల్తేరు మీదుగా, ఎం. ఎస్. ఎం. మీదగాని లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను.
కోళ్ళు	బెంగాలు, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషనునుండియైనను, వాల్తేరు మీదుగా ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద గాని, వాని మీదుగా ఏ స్టేషనుకుగాని.
హూఫ్‌మీల్ (Hoof meal)	బెంగాలు, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండియైనను, బెంగాల్ బీహార్, ఒరిస్సాలలోని ఏ స్టేషనుకైనను మరియు, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద ఏ స్టేషను కైననూ - లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను.
హార్నమీల్ (Horn meal)	బెంగాల్, బీహార్, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని లేక వానిమీదుగా ఏ స్టేషను కైననూ.
పెల్లం	లైట్ రైల్వేతో సహా ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం., మరియు ఎస్. ఐ. రైల్వేల మీద - లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనా.
జనపనార సరుకులు (సంచులు, బండి పట్టాలు-ట్రైస్ మున్నగునవి కలుపుకొని)	వాల్తేరు మీదుగా ఏ స్టేషను నుండి. ఏ స్టేషను కైనను.
నిప్పుపెట్టెలు	ఏ స్టేషనునుండియైనను ఎం.ఎస్.ఎం., మరియు ఎస్. ఐ. రైల్వేలమీద - లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను.
తెలకపిండి (Oilcake)	బెంగాల్, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండియైనను, ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద ఏ స్టేషను కైనను-లేక వానిమీదుగా ఏ స్టేషను కైనను.
పేపరు - N. O C. బేళ్లు, కట్టలు లేక పెట్టెలలోగాని	మద్రాసు రాజధానికి పెలుపలనున్న ఏ బి. ఎస్. ఆర్. స్టేషను నుండి యైనను మద్రాసు రాజధానిలోని ఏ బి. ఎస్. ఆర్. స్టేషను కైనను, మరియు వాల్తేరు మీదుగా ఏ స్టేషను కైనను.
బ్లైండ్- (కలప N O C)	బెంగాల్, బీహారు, మరియు ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండి యైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషను కైననున్నూ-లేక మరియు వానిమీదుగా ఏ స్టేషను కైననూ.
బ్లైండ్- (కలప N. O. C.)	బి. ఎస్. ఆర్. లోని ఏ స్టేషను నుండి యైనను, ఎం. ఎస్. ఎం మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషను కైననూ లేక వానిమీదుగా ఏ స్టేషను కైననూ.
పనికిరాని పగ్గాలు లేక ముక్కలు	బెంగాలు, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండి యైనను, ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషను కైనను లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను. బి. ఎస్. ఆర్. లోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం., మరియు ఎస్. ఐ. రైల్వేలలోని - లేక వానిమీదుగా ఏ స్టేషను కైననూ.
ఉప్పు	బెంగాలు, బీహారులలోని ఏ స్టేషను నుండియైనను వాల్తేరుమీదుగా. ఎం. ఎస్. ఎం., లేక వానిమీదుగా ఏ స్టేషనుకు గాని.
తోళ్లు	బెంగాల్, బీహార్, బి. పి. లలోని ఏ స్టేషనునుండియైనను, ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని లేక వానిమీదుగా ఏ స్టేషనుకైన గాని.
సోడా యాష్	బి. ఎస్. ఆర్. దానికి సంబంధించిన లైట్ రైల్వేల మీద స్టేషనునుండియైన ఎం. ఎస్.ఎం. మరియు ఎస్.ఐ. ఆర్. లోని లేక వాటిమీదుగా యేస్టేషనుకైనను.
గంజి (పరూపంలోవున్నా)	మద్రాసు రాజధానికి పెలుపలనున్న ఏ బి. ఎస్. రైల్వే స్టేషనునుండియైనను, మద్రాసు రాజధానిలోని ఏ బి. ఎస్. రైల్వేస్టేషనుకున్నా - మరియు వాల్తేరు మీదుగా ఏ స్టేషనుకైననూ.
స్టేషనరీ	బి. ఎస్. ఆర్. లోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. మరియు ఎం. ఎస్. రైల్వేలలోని ఏ స్టేషనుకైనను.
కాఫీ టీ పెట్టెలు టీ చెస్టు పూర్తు	బెంగాల్, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని ఏ స్టేషనుకైనను.
కలప N O. C. (కలప మరియు ప్లయివుడ్డు)	బెంగాల్, బీహారు, ఒరిస్సాలలోని ఏ స్టేషను నుండియైనను, ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేల లోని లేక వానిమీదుగా ఏ రైల్వేస్టేషనుకైననూ.
దేశీయమైన పొగాకు (బీడీ, హుక్కా పొగాకు పహా)	లైట్ రైల్వేతో సహా ఏ స్టేషను నుండియైనను ఎం. ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద - లేక వాని మీదుగా ఏ స్టేషనుకు గాని.
పసుపు	లైట్ రైల్వేతో సహా ఏ స్టేషను నుండియైనను, ఎం.ఎస్. ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలమీద లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను.
నూలుతుక్కు	లైట్ రైల్వేతో సహా ఏస్టేషనునుండియైన ఎం.ఎస్.ఎం. మరియు ఎస్. ఐ. రైల్వేలలోని లేక వానిమీదుగా ఏ స్టేషనుకైనను.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

ప్రకటన

సిండియా స్టీమ్‌నావిగేషన్ కంపెనీ., లిమిటెడ్, విశాఖపట్టణము.

ప్రాంటెక్స్ ఆఫ్ ఎమిగ్రెంట్సు,

పూరీలోనుండని కారణమున విశాఖపట్టణమునుండి 1-10-46 తేదిన రంగూనుకు బయలుదేరుచున్న "ఎస్. ఎస్. జలగోపాల్"కు టిక్కెట్లు అమ్మకము, 28-9-46 నుండి కాక 26-9-46 నుండి మొదలుపెట్టబడును.

నోటీసులు

గుంటూరు సబ్‌కోర్టులో

Se 72/36 EP 47/46

వాది:-కిడాంబి గోపాల కృష్ణమాచార్యులు.

ప్రతివాది:-చెన్నం జేశయ్య.

ప్రతివాది తాలూకు జప్తుఅయి వేలం కావలసిన ఆస్తివైనం. గుంటూరు సబ్ డి॥ యిలాకా ఉప్పలపాడు శివారు గోళ్ల మూడి గ్రామములోని డి॥ నెం 487 రు యు 7-18 ట్లు మింజాములె యు 0-80 ట్ల పల్లం భూమికి హద్దులు. (తూ) పూల దేశయ్య (ద) చెన్నం జేశయ్య (ప) చెన్నం రామయ్య (ఉ) మద్దూరి రామయ్య-కిమ్మత రు 600/ లు. వేలం వాయిదా 28-10-1946.

కొర్రపాటి వెంకటసుబ్బారావు, వాది వకీలు.

ప్రకటన

కడపజిల్లా పులివెందుల పంచాయతి

బోర్డు తీర్మానము నెం 25 రు తేది 11-9-46 ననుసరించి 1920-వ సంవత్సరము మద్రాసు లోకలు బోర్డు ఆక్టు, రూలు 75 (బి) ననుసరించి పులివెందుల పంచాయతి మేరియాలో నుండు బండ్లపైన, సైకిళ్ళపైన (Vehicle tax) 1947-వ సంవత్సరము ఏప్రిల్ నెల 1-వ తేదినుండి యీ క్రింద సమాదు చేసిన మేరకు వేయబడును. ఆక్షేపణలు కాని, సలహాలుకాని యిచ్చువారు యీ నోటీసు ప్రచురించిన తేదినుండి 7 (ఆరు) వారముల లోపల పులివెందల స్పెషలు ఆఫీసరుగారికి వ్రాతమూలకముగా గాని, ఖుద్దునగాని తెలుపుకొనవచ్చును.

మెడ్యూలు

రెండుయెద్దుల బండి 1-కి అర్థసం॥ రు 2-0-0
ఒంటి యెద్దు బండి 1-కి అర్థసం॥ రు 1-0-0
సైకిలు, త్రైచక్రికలు, సైకిలు 1-కి అర్థసంవత్సరమునకు రు 1-0-0

(సం) ఎం, కృష్ణారావు, స్పెషలు ఆఫీసరు.

మద్రాసునకువచ్చువారికి సుఖనివాసము - శ్రేష్ఠమైన భోజనము.

నియో మానసరోవర్,

నెం. 8, వల్లభ అగ్రహారము (స్టార్ టాకీస్‌కు ఎదురుగా)

ట్రిప్లికేన్ మద్రాసులో సమీపమందును స్థిరముగా నుండువారికిగూడ నివాససౌకర్యము దొరకును.

Gram. SAROVER. ఫోన్: 86294.

అ. భా. సంస్థాన ప్రజామండలి

కాశ్మీర సంస్థానముగురించి స్థాయిసంఘ తీర్మానం

ఢిల్లీ, సెప్టెంబరు 19: అ. భా. సంస్థాన ప్రజామండలి స్థాయి సంఘము వారు నేటి అంత్య సమావేశంలో కాశ్మీరము, కొచిన్, బస్తార్ మొదలైన సంస్థానముల గురించి తీర్మానాలు చేశారు.

కాశ్మీర సంస్థానమును గురించిన తీర్మానంలో ఇలాఉన్నది:- "అ. భా. సంస్థాన ప్రజామండలి ఉపాధ్యక్షులైన షేక్ మహమ్మద్ అబ్దుల్లాను అరెస్టుచేసినందుకు పరమ్ఖేదసూచకంగా కాశ్మీర సంస్థానంలో ఏర్పడిన పరిస్థితిగురించిన్నీ, ఆగస్టు అనంతరం సంస్థానాధికారులు పాటించుచుంగా ప్రజలమీద ప్రయోగించిన దమన విధానంగురించిన్నీ; సంస్థాన ప్రజామండలి స్థాయిసంఘము వారునూ సాధారణ సంఘము వారునూ తమ అభిప్రాయములను వెల్లడించారు.

శాంతి యుతమును గౌరవప్రదమును అయినటువంటి పరిష్కారమును సాధించుటకు కావించిన ప్రయత్నము లన్నింటినీ, సంస్థానాధికారులు పదే పదే అడ్డుపడి భంగము చేసినందుకు కమిటీవారు ఎంతయు చింతించుచున్నారు. సంస్థానాధికారులు ప్రజలయొక్క ధైర్య సాహసములను వారి సంఘీభావమును చెదరగొట్టుటకై శ్రమలమీద తీవ్రమైన దమన విధానమును ప్రయోగిస్తూ వచ్చారు; సంస్థానాధికారులు ఇంకనూ ఈ విధానమును విరమించలేదు. రాజకీయ ఖైదీలయెడ అవలంబిస్తున్న అమానుషవైఖరి, షేక్ అబ్దుల్లామీద విధించిన 8 ఏళ్ల కారాగారవాస శిక్ష, కాశ్మీర సంస్థాన విధానము మారలేదనడానికి నిదర్శనములు. భారతదేశంలో బ్రహ్మాండమైన మార్పులు జరుగుతున్నవి; ఈ మార్పుల మూలంగా అనతికాలంలోనే బ్రిటిష్ ఆధిపత్యము తుదముట్టనున్నది; వీటివలన సంస్థానములలో కూడా విస్తారమైన పర్యవసానములు రానున్నవి. భారతదేశంలో ఇంతటి బ్రహ్మాండమైన మార్పులు జరుగుతున్నప్పటికీ, కాశ్మీర ప్రభుత్వమునకు చీమ చిటుకుట్టినట్లయినా లేదు. కాశ్మీర ప్రభుత్వము సంస్థాన ప్రజలయెడ నిరంకుశ నియంతృత్వ విధానమును అనుసరించడమే కాకుండా, కఠోర్వైఖరితో యావన్మంది భారతదేశ ప్రజల అభిప్రాయములను కూడా నిర్లక్ష్యం చేస్తున్నది."

బంట్రోతులకు రాట్నాలు

మదరాసు, సెప్టెంబరు 21:

సెక్రటేరియట్‌లో పార్లమెంటరీ సెక్రటరీల బంట్రోతులచే రాట్నాలు పడికింపడానికి ఏర్పాటు చేయిస్తారట. శుక్రవారంనాడు రాఘవయ్యగారు తమ బంట్రోతుకు ఒకరాట్నమిచ్చి పడికించారు.

క్రిమినల్ ట్రయిబ్సు చట్టం

క్రిమినల్ ట్రయిబ్సు చట్టాన్ని రద్దు చేస్తూ ఒక బిల్లును తయారుచెయ్యవలసినదిగా ప్రధాని ఉత్తర్వుచేసినట్లు తెలుస్తోంది.

భారతదేశపు అంతర్జాతీయ వ్యాపారం

ఇండియాప్రభుత్వ వ్యాపార శాఖామంత్రి ప్రసంగం

ఢిల్లీ, సెప్టెంబరు 20: అంతర్జాతీయ వర్తక వ్యాపారము ఏరీతిగా ఇకముందు పెంపొందవలెనో సూచించుచు అమెరికా ప్రభుత్వ కొంక ప్రణాళికను తయారుచేసి పరిశీలనార్థమై ఇండియా ప్రభుత్వమునకు పంపినది. సంయుక్తరాజ్య మండలియొక్క ఆర్థిక వ్యవహార సంఘమునకు అధ్యక్షులైన ట్టియు, ప్రస్తుతం మైసూరు దివానుగా నున్నట్టియు సర్ ఏ. రామస్వామి మొదలియారుగారు ఈ విషయములో అంతర్జాతీయసభలందు జరిగిన చర్చలు వగైరాలను క్రోడీకరిస్తూ కొంత సంజాయిషీని నివేదించిరి.

అమెరికా ప్రభుత్వం పంపిన అంతర్జాతీయ వ్యాపారాభివృద్ధి ప్రణాళికను పరిశీలించుటకై ఇండియాప్రభుత్వ వ్యాపార విధాన నిర్ణయకమిటీ ఢిల్లీలో సమావేశమైనది. ఈ కమిటీ సమావేశములో నదిరు అమెరికను ప్రణాళికలోని అంశములకు సవరణలు ప్రతిపాదింపబడెను. ఆర్థిక వ్యవహారవేత్తలు కొందరు సలహాసంఘముగా ఇండియా ప్రభుత్వమునకు ఏర్పడి యున్నారు. ఈ సలహాసంఘమునకు అనుబంధముగా సుంకనిర్ణయకమిటీ ఒకటి కలదు. ఈ సుంక నిర్ణయముల కమిటీవారు అమెరికను ప్రణాళికకు సవరణలను సూచించిరి. వీరు సూచించిన సవరణలు వ్యాపారవిధాన నిర్ణయకమిటీ సమావేశములో ఆమోదింపబడెను.

ఈ వ్యాపార విధాన నిర్ణయకమిటీ సమావేశమును ముగించుచు ఇండియా ప్రభుత్వ వ్యాపారశాఖా మంత్రియైన సి. హెచ్. భాభాగారు యిలా ప్రసంగించారు.

అంతర్జాతీయ వర్తక వ్యాపారముల యందు భారతదేశము ఏవిధమైన సంబంధమును కలిగియుండినప్పటికీ అంతర్జాతీయ వ్యాపార పథలయందు భారతదేశము పాల్గొని వ్యవహరించినప్పటికీ భారతదేశము లాభముకొరకే అట్టి వ్యవహార ప్రసక్తిని కల్పించుకొనడమగును. భారతదేశములోని యంత్రాగారముల ఆసాముల క్షేమములేగాక, కార్మికులయొక్కయు, కర్షకుల యొక్కయు క్షేమాభ్యుదయములకు ప్రయోజనకరముగా ఏవిధమైన అంతర్జాతీయ వ్యాపార పద్ధతులనను సరింపవలెనో ముందుగా మనము నిర్ణయించుకోవలెను. అందుకొరకై భారతదేశములోని ప్రజాభిప్రాయమును విమర్శించి తెలిసికొని స్థిరనిర్ణయములను చేయవలెను. కనుక యీలోపుగా అంతర్జాతీయ వ్యాపార విషయిక మహాసభకు భారతదేశ ప్రతినిధులు పోజరైనప్పటికీ, తొందరపడి ఏ విధమైన ఒప్పందమును భారతదేశ ప్రతినిధులు అట్టి అంతర్జాతీయ పథలలో ఇవ్వకూడదు చేయవీలులేదు.

మన వ్యాపార పథకమేరీతిగా నుండవలెనో మనకు ఏవ్యాపార పథకము క్షేమకరముగానుండునో ముందుగా నిర్ణయించవలసియున్నది. భారతదేశ ప్రజల ఆర్థికాభివృద్ధికి క్షేమకరమైన అంతర్జాతీయ వ్యాపార సంబంధములను మనము ఏర్పరచుకోవాలి.

ఇతరదేశాలతో వర్తక వ్యాపారం చేయుటకు భారతదేశానికి సొంత వర్తక నావలు విశేషంగా కావాలి.

ఈ పథలో యీ క్రింది అంశములు కొన్ని ముఖ్యసూత్రములుగా ప్రధానాంశములుగా ఆమోదింపబడెను. (1) భారతదేశము ముడిసరకులను విదేశాలవారు కొనుక్కోవలెనని కోరేయెడల, యంత్రాగార పరిశ్రమలయందు పనుకబడియున్న భారతదేశానికి విదేశాలవారు యంత్రపాముగ్రలను యంత్రనిపుణులను సప్లయి చేయవలెను. (2) భారతదేశానికి విదేశీయులు ఏరీతిగా యిక్కడ వ్యాపారపు కంపెనీలను ఏర్పాటుచేసికొని వ్యాపారం చేసికొనుచున్నారో అదేరీతిగా భారతీయులకుకూడా అమెరికా మున్నగుదేశాలలో వ్యాపారపథంగల సేర్పాటుచేసికొని వ్యాపారం చేయుటకు అవకాశము లుండవలెను.

(3) ఆర్థికంగా పనుకబడియున్న రాజ్యాల కాలూపు చరకులను తెప్పించుకొనుటలో కొన్నిదేశాలయెడల అభిమానం చూపిస్తూ పక్షపాత భేదభావమును విదేశాలవారు పాటించుచున్నారు. అట్టి విభేదభావం పోవలెను.

మద్రాసు శాసనసభకు కొత్త భవనాలు

మదరాసు, సెప్టెంబరు 21:

మద్రాసు శాసనసభకు బాంక్వెటింగ్ హాలు పరిపదనందున ప్రక్కనే కొత్తభవనములను నిర్మించే విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని తెలిస్తోంది.

గవర్నమెంటు హౌస్‌లో 91 మంది ఉండేందుకు బసలు ఏర్పాటుచేశారు.

జిల్లాబోర్డు ఎన్నికలు

రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

బెజవాడ, సెప్టెంబరు 21: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఓబులరెడ్డిగారి క్రింది తంతిని పంపారు.

తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల, జిల్లాబోర్డు, మ్యునిసిపల్ ఎన్నికలు జరుపుటకు ఏర్పాట్లు చేయబడ్డాయి. దరఖాస్తులకు సెప్టెంబరు 30 తారీఖు చివరిదినము. అభ్యర్థులు కాంగ్రెసువారు ఎ. బి. సి. సి. వారికి ఆయా పట్టణ కాంగ్రెసు సంఘాలవారికి తమ దరఖాస్తులు పంపుకోవలెను. గుంటూరుజిల్లా, బెజవాడ పట్టణాలలో మనుషు దరఖాస్తు పెట్టుకొన్నవారు మరల దరఖాస్తు చేయనవసరం లేదు. డి. సి. సీలు టి. సి. సీలు దరఖాస్తు రుసుములో నాల్గవవంతు పి. సి. సి. కి పంపుకోవలెను. డి. సి. సీ. టి. సి. సీ వారలు వచ్చిన దరఖాస్తుల రుసుము 80 తారీఖు రోజు. లోగా తంతిద్వారా తెలుపవలెను. పి. సి. సి. ఎన్నికలకు సహా వచ్చిన అన్ని కేసుల పూర్తి జాబితాను రిజిస్టర్డు పోస్టుద్వారా పంపివేయవలెను.

జిల్లాబోర్డుకు దరఖాస్తు రుసుము 60 రూ. మునిసిపాలిటీలకు 35 రూ. స్త్రీలు, ముస్లిం, కైస్తవులు దరఖాస్తు రుసుము 10 రూ మాత్రమే చెల్లించవచ్చును. వారి జనులకు దరఖాస్తు రుసుములేదు. ఏపరిస్థితులలోను దరఖాస్తు రుసుము వాపసుచేయబడదు. జిల్లాబోర్డు, మునిసిపాలిటీల విషయంలో డి. సి. సి. వారి ఆమోదాలు, అక్టోబరు 5 తారీఖులోపలగా ప్రకటింపబడవలెను.

దరఖాస్తులతోపాటు, దరఖాస్తుదారుల రికార్డులుకూడా, డి. సి. సి వారు, పి. సి. సి. కార్యాలయానికి పంపవలెను.

తూర్పుగోదావరి విచారణలు 13, 14, లు, పశ్చిమగోదావరి 15, 16. కృష్ణా 17, 18. పి. సి. సి. అంతిమనిర్ణయాలు అక్టోబరు 19వ తారీఖున ప్రచురింపబడుతాయి.

సవరణ

అనంతపురంజిల్లా పెనుకొండ పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు ఇలా వ్రాస్తున్నారు:

"ఆగస్టు 80 తేది పత్రికలో 'అనంతపురంజిల్లాలో ఔషధవారం' అన్న శీర్షికను చెలువడిన వ్యాసంలో ఒకటి రెండు అసత్యములున్నవి. పెనుకొండకు లారీలలో నీళ్లు సప్లయి అవుతూఉన్నట్లునూ బిందె ఒకటికి కానీ వసూలు చేస్తూన్నట్లునూ ఉంది. మే 17 నుంచి ఆగస్టు 10 వరకూ నీరు సప్లయి చేయబడింది. కాని నుంచి నీరుకు ఎలాంటి ఖరీదూ వసూలు చేయబడలేదు. ఉచితముగానే నీరు సప్లయి చేయబడినది. ఆగస్టు 9, 10 తేదీలలో బాగా వర్షంపడింది. బోగసముద్రం చెరువు బాగా నిండింది' కాలువ మూసాలవరకూ నీటి ఇబ్బందిఉండదు. అందుచేత లారీలో నీరు సప్లయి చేయడం ఆపివేయబడింది."

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, విశేషము వాంతులు మొదలైన కేవిళ్లవలన ఆరోగ్యకష్టట, విరేచనబద్ధకము, పసరు, కండ్లు పుచ్చుట అను అనేకబాధలు పడుదురు. వీటి అన్నింటికికారణము గర్భములోని బిడ్డయొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia వా) డవలసినదని డాక్టర్లుగట్టిగా సిఫారసుచేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న ఆమ్లమును (Acid) కడుపులోఅపాయకరమైన పదార్థమును వాయువును (Gas) కలుగనీయకుండా తన్ని వికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి పరిణామైన స్థితిలో కాట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించుమంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెడుచుచున్న ఆమ్లమును తక్షణమే విరుచును. ఫిలిప్సు పదార్థమైన అపాయము ఆలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

తన్ని నుండుతాపమంతోను శిమ్మనుండడము 4 కొన్నుల సీసాలలను 12 కొన్నుల సీసాలలను దొరకగలదు. మంచి పానకగల మూతలుకూడా దొరుకును. ముఖ్యముగా గర్భిణీస్త్రీలకు యెక్కువ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయు విశేషములను కల్గుండును. V-33.

PHYNAZOL

The Ideal SOLID DISINFECTANT

మెడల్ కంపెనివద్దనే దొరకును.

1 పౌను డబ్బీ	రు	1/12/- ఒక్కొక్కటి
1 పౌను ..	..	3/4/- ..
5 పౌన్లు ..	..	15/8/- ..
10 పౌన్లు ..	..	30/8/- ..
50 పౌన్లు ..	..	3/- పౌను ఒకటికి.

8 ఔన్సుల టిన్నులో డి. డి. టి. గూడ దొరకును. టిన్ను 1 కి వెల రూ. 2-8-0.

వివరములకు:

The INDIA WATERPROOFING & DYEING WORKS
NO. 2, DHARAMTALA STREET, CALCUTTA

డిస్ట్రిబ్యూటర్సు:—(1) మైసూర్ అండ్ కూర్గు మెర్చంట్సు రమలార్ అండ్ కో. మైసూరు
(2) మంథార్, కొచ్చిన్. తిరువాన్కూరు.
కోయంబత్తూరు, మైదుకు పీఠగిరుల జిల్లాలు, మెర్చంట్ సేన్సుకో. లిమిటెడ్. కోయంబత్తూరు.

25 తేదీ వరకు మాత్రమే

న్యూ థియేటర్సువారి

ప్రెసిడెంటు

(హిందీ)

సైగల్, లీలా దేశాయ్, కమలేశ్, కుమారి తదితరులు పాల్గొన్న ఫిలిం.

వెల్లింగ్టన్ (మద్రాసు)

వ్యాధి మిమ్ములను పీడింపక మునుపే జాగ్రత పడుడు.



శ్వాససంబంధమైన జబ్బులను నిరోధించుటకు జీవనత్వములను నిర్మించుకొనుము.

మీ శరీరము బలహీనంకాంది నీరసించి నప్పుడు, జలుబు, అంటువ్యాధి, శ్వాస సంబంధమైన వ్యాధులకు మీరుత్వరగా లోనయ్యెదరు.

వాటర్బరీస్ కాంపౌండు క్రమం తప్పకుండా వాడు చున్నట్లయితే, అది నిరోధక శక్తిని నిర్మించి స్వాధీనమైన మార్గమేదో మీ శరీరమును బలపడుచును.

వాటర్బరీస్ కాంపౌండు సమస్తాల్లో దీర్ఘమము చేయబడిన బలవర్ధకౌషధము అది ఆకలిని హెచ్చించును జీవనత్వములను చేకూర్చును జీవిత సౌఖ్యమునుల పించుట కవసరమైన ఆరోగ్యమును నిలబెట్టుకొనుటకు తోడ్పడును. నేటి నుండియే వాటర్బరీస్ కాంపౌండును ప్రారంభించుము.

వాటర్బరీస్ కాంపౌండు

మిమ్ము ధృఢముగా నుంచును 190

పుష్పము మీ అదృష్టమును తెలుపును

మీకైన పువ్వుపేరు వ్రాసి మీ పేరు, చిరునామాతో మాకు పోస్టుకార్డు పంపండి. రాబోయే 12 నెలలకు మీభవిష్యత్తును గూర్చిన వివరాలతో కవరును రూ 1-4-0 కు (తపాలా కర్చులు ప్రత్యేకము) మీకు పంపుతాము. ఆ వివరాలలో అనేకవిషయములతోబాటు ముఖ్యంగా మీ వ్యాపారలాభ నష్టాలు, ఉద్యోగములో అభివృద్ధి, నౌకరీ బదిలీ, పుట్టుక, వివాహము, ఆనందము, శారీరకబాధలు, దుష్టగ్రహబాధలనుండి రక్షింపబడుటకు మార్గము సూచింపబడును. ఒకసారి చూచినచో మా కీర్తిప్రతిష్ఠలు నిజాయితీ మీకు బుజువు కాగలదు. (2-70)

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA,
(A. P. M.) KARTARPUR ((JULLUNDUR)

జిలెట్ బ్లేడులు

త్వరగాను, సులభముగాను, నున్నగాను, తక్కువ ఖర్చులోనున్ను క్షౌరముచేయును. జిలెట్ క్షౌరపద్ధతికి అది పూర్తివివరణ. మీకు యెల్లప్పుడు జిలెట్ బ్లేడ్లు దొరకడము దుర్లభమైతే, వాటికోసము ప్రయత్నము చేయుటకు తగినవి-తయారింపు ఇంకను మితంగానే వున్నది.

బ్లూ జిలెట్ బ్లేడు 5 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు 1-0-0
"స్టాండర్డు" జిలెట్ 12 బ్లేడుల ప్యాకెటు ఖరీదు రు 1-8-0

MADE BY Gillette

తమరు పరాకు చిత్తగిస్తున్నారు



..."సిజర్స్ సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చుటంలో విచక్షణ గలవా రందరికి అవి సంవత్సరాలనుండి అత్యంతప్రియంగా వున్నవి— "సిజర్స్" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును."

10 సిగరెట్లు 4 అణాలు

మరిన్నీ స్థానికముగా గాని రాష్ట్రీయముగా గాని తన్ను అమలువున్నచోట అదనపుపన్ను.

WILLS'S SCISSORS CIGARETTES

S/158

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.

రాష్ట్రవార్తలు

వరంగల్లులో పోలీసు రాజ్యం

కాంగ్రెసు కార్యకర్తల అరెస్టు

వరంగల్లుపట్టణ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులను శ్రీ టి. హయగ్రీవాచారిగారిట్లు ప్రకటించుచున్నారు:—

"ఆగస్టు వరంగల్ కోటలో ముస్లింసుండాలు దాడిజరిపి శ్రీ॥ శే॥ మొగులయ్యగారినిచంపి 38 గురిని గాయపరచిన సంగతి దేశీయులందరికి తెలిసినదే యున్నది. నేరస్థులలో ఏ పదిమందో తప్ప ముఖ్యులు ఇంతవరకు అరెస్టుకాబడలేదు. వారు స్వేచ్ఛగా తిరుగుచున్నారు. ముఖ్యంగా పోలీసు ప్రవర్తన చాలా విపరీతముగా ఉన్నది. అశాంతికల్గు నవకాశములు గల ప్రదేశములలో నుంచబడిన పోలీసుదళములు శాంతిస్థాపన త్రిజేయుటకు బదులు అనవసరముగా హిందువులను, హిందూస్త్రీలను బాధించుచూ అవమానించుచున్నారు. 144 వ సెక్షను హిందువులపైనా కాంగ్రెసుకార్యకర్తలపైనమాత్రమే అమలు జరుపబడుచున్నది. కార్యకర్తలు పోలీసువారిఅత్యాచారాలనుగూర్చి చెప్పుటకూడా తప్పే. ఇదేకారణముగా వరంగల్లు కోట, రంగశాయి పేటలలోని ప్రముఖ కార్యకర్తలను, 144 వ సెక్షనును ఉల్లంఘించిరారను అసత్య నేరారోపణచేసి, అరెస్టుచేసినారు. భగీరథ ప్రయత్నముమీద వరంగల్లు కోటలోనికి పోకుండే మరుమీద జమీనతుపై విడుదల చేసినారు. దారుణ హత్యాకాండ జరిపిన, హంతకునిగాని లేక అతని అనుచరులనుగాని, అరెస్టు చేయకుండుటయూ, మర్యాదస్తులు శాంతిప్రియులను కార్యకర్తలను అరెస్టు చేయుటయూ, స్థానిక అధికారుల పక్షపాతబుద్ధిని చెప్పకయే చెప్పుచున్నవి. సాయుధులై ముస్లిం గుండాలు గుంపులు గుంపులుగా బహిరంగముగా వీధులలో తిరుగుతూఉన్నా, ముస్లిం హోటళ్ళలో ఆయుధములు అమ్ముతున్నా, వారికి శిక్షలేదు. ఆత్మరక్షణకై ఒకటి రెండు ఆయుధములు ఉంచుకున్న హిందూకార్యకర్తలవద్దనుండి ఆయుధములు గుంజుకొన బడుచున్నవి. పసువుల కాపర్లవద్దనున్న ముల్లుకఱ్ఱలను సైతము గుంజుకొని వారిని శిక్షించుచున్నారు. ఇట్టి చర్యలచే శాంతి భంగము కల్గునుకాని బాగుపడదని అధికారులు గుర్తించాలి. అనుభవములేని యీ అధికారులు మారినగాని పరిస్థితులు బాగుపడవు.

వరంగల్లుకు సర్ మీర్జా ఇస్మాయిల్ గారు రానున్నారు. వరంగల్లు పౌరులు మరియు కోటలోని బాధితులు తమకష్టములను గుండాలఘాతుకచర్యలను స్థానికాధికారుల పక్షపాతబుద్ధిని వారికి నివేదించుకొనదలచుచున్నారు. ఇట్టి అవకాశమును కలుగనీయకుండుటకే ప్రముఖ కార్యకర్తలను అరెస్టుచేయు విధానము అవలంబింపబడినదనట నుస్పష్టము.

స్థానికాధికారుల యీదమన నీతిని పాక్షిక విధానమును దేశీయులు ఏకగ్రీవముగా ఖండించవలయును. ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికైనా వివేకముతోనూ దక్షతతోనూ నిష్పాక్షికముగా ప్రవర్తించగలరని ఆశించుచున్నాను.

కూచిపూడి

స్థానికబాలభారతీ గ్రంథాలయ వార్షికోత్సవము డా॥ ముగ్గే వి. శ్రీరంగాచార్యులుగారి అధ్యక్షతక్రింద జరిగినది. చింతలపాటి లక్ష్మీనరసింహశాస్త్రి, చింతా నాగేశ్వరశర్మ, కోసేరు సుబ్రహ్మణ్యం, నూతలపాటి వెంకటేశ్వర్లుగార్లు గ్రంథాలయ ఆవశ్యకతనుగురించి ముచ్చటించిరి.

తణుకు

వాగంటి వీరమల్లి భార్జున లింగంఅయ్యవార్లంగారి ద్వితీయవార్షిక ఆరాధనోత్సవములు సెప్టెంబరు 8 న జరిగినవి.

తాడిపత్రి

పట్టణకాంగ్రెసుసంఘమునకు కె. శ్రీనివాసాచార్యులుగారు అధ్యక్షులుగా, చల్లా సుబ్బారాయుడుగారు కార్యదర్శిగా, వి. వెంకోబరావుగారు సహాయకార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

మదనపల్లి

చిత్తూరుజిల్లాబోర్డు ఎన్నికలలోకమ్యూనిస్టుపార్టీవారు కాంగ్రెసు అభ్యర్థులకు పోటీపెట్టుటకు నిర్ణయించుకొన్నట్లు తెలియుచున్నది.

అమలాపురం

అమలాపురం తాలూకా కాంగ్రెసు సంఘమునకు గొల్లకోటి సోమరాజుగారు అధ్యక్షులుగనూ, పుసులూరి సూర్యప్రకాశరావుగారు ప్రధానకార్యదర్శిగనూ ఎన్నుకొనబడిరి.

నర్సాపురం

శ్రీ॥ శే॥ దండునారాయణరాజుగారి స్మారకదినోత్సవం కొవకర్ల కాశీ విశ్వనాథంగారి అధ్యక్షతను జరిగింది.

బెజవాడ

స్థానిక దివ్యజ్ఞాన సమాజమునకు అయ్యంకి వెంకటరమణయ్యగారు అధ్యక్షులుగా, యస్. వెంకటప్పయ్యగారు ఉపాధ్యక్షులుగా యం. నాగలింగయ్యగారు ప్రధాన కార్యదర్శిగా, దిగవల్లి శేషగిరిరావుగారు కోశాధిపతిగా, నూరి కృష్ణమూర్తిగారు సహాయ కార్యదర్శిగా, మల్లాది ఫణిభూషణరావుగారు లైబ్రేరియన్‌గా ఎన్నుకోబడిరి.

కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్

గుత్తా రాజారావుగారి అధ్యక్షతను కృ. జి. యు. కాం. కార్యవర్గ సమావేశం సెప్టెంబరు 16 వ తేదీన సమావేశమై రాష్ట్రీయ యువజన కాంగ్రెస్ విషయంలో రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూనూ, పేరేటి వెంకటరత్నం, పి. రామంగార్ల మరణములకు విచారం తెలుపుతూ, వారి కుటుంబాలకు సానుభూతి చూపుచూను తీర్మానాలు చేసినారు.

మోటారు పనివారి సమ్మె పరిష్కారం

మదనపల్లి మోటారు పనివారు ప్రారంభింపదలచిన సమ్మె ఆగిపోయింది. రాష్ట్రీ మోటారు పనివారసంఘం కార్యదర్శి శీతారాం నాయుడుగారూ, స్థానికసంఘ కార్యదర్శి నూతి రాధాకృష్ణయ్యగారు యజమానులతో సంప్రతించగా అలవెన్సు బోనసు, జీతాల విషయంలో సమాధానం కుదిరింది.

పులివెందుల

పులివెందుల తాలూకా కాంగ్రెస్ కమిటీకి యస్. నరసింహం, ఎ. బసవయ్యగార్లు అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నుకోబడినారు.

పొందూరు

గొతులచ్చన్న, ఆంధ్ర కాంగ్రెస్ సహాయ కార్యదర్శిగారి అధ్యక్షతనుస్థానిక యువజన కాంగ్రెస్ వార్షికోత్సవము జరిగినది. త్రిపురాన హరిహరరావుగారు పతాకోత్సవం చేసారు. రహమాన్ ఖాన్‌గారు సభ ప్రారంభోత్సవం చేశారు.

చిత్తూరు

కుప్పం తాలూకా అందిగానూరు, బళ్ళ, విజలాపురం గ్రామాలలో సెప్టెంబరు 11, 12, 13 తేదీలలో ధాన్య సంగ్రహణ సందర్భంలో అధికారులు గ్రామస్థులపై దౌర్జన్యం జరిపినట్లు ఇక్కడికి వార్తలు తాగాడి. శ్రీనివాసఅయ్యంగారు, కలెక్టర్‌ను చూచి పరిస్థితులు నివేదించారు. కలెక్టరుగారు ఖారి పర్సనల్ అసిస్టెంటును విచారణ నిమిత్తం పంపిరి.

కడప

జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం పి. బసిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఆహార పరిస్థితులను గురించి చర్చించినారు. త్వరలో విద్యుచ్ఛక్తి సప్లయి అగునట్లు చేయాలనీ, గానుగ పిండి ఇప్పటికంటే ఎక్కువ సప్లయి చేయించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

ఆవడి ఆరోగ్యాశ్రమానికి గ్రాంటు

మదరాసు, సెప్టెంబరు 21: శ్రీ అచంట లక్ష్మీపతిగారిచే నిర్వహింపబడుచున్న ఆవడి ఆరోగ్యాశ్రమమునకు మద్రాసు ప్రభుత్వమువారు తిరిగి సాలీనా రూ 7,000 గ్రాంటు నిచ్చుటకు అంగీకరించిరి.

మదరాసు రేడియో

సెప్టెంబరు 24 మంగళవారము

(వి. యమ. యం. 211 మీ) ఉ॥ 7-30 మునిరి సుబ్రహ్మణ్య అయ్యర్ కీర్తనలు. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 టా॥ కీర్తనలు. 8-30 కే. సి. జయం. మ॥12-30 వి. సి. యల్. కృష్ణన్. 1-0 మహిళా మండలి. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 ఫీలిం కీర్తనలు. 2-15 అరణి వి. కారదాంబాళ్ 2-45 కీర్తనలు. సా॥ 4-0 యం. డి. రామనాథయ్యర్. 4-30 కే. అయ్యా అయ్యంగార్ (వీణ) 5-30 సి. హెచ్. భీమశంకరరావు. 6-0 ఆంగ్లమున వార్తలు. 6-20 యం. యం. రంగప్ప (మురళి) 7-15;7-45 కీర్తనలు. రా॥ 8-9 "శేరాణి" తెలుగునాటకం. 8-30 పి.ఎస్. సుందరం. 9-0 ఆంగ్లమున వార్తలు. 9-40 జంత్రపమ్మేళనం. 10-0 కీర్తనలు.

మదరాసు 2. ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులోవార్తలు సా॥ 6-30 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-30 పుస్తకపరిచయ (జే. రుక్మిణీనాథ్)

తిరుచినాపల్లి

సా॥ 5-0; రా॥ 8-30 టి. కే. బాలకనేళ అయ్యర్ (మురళి) 7-0 కీర్తనలు. రా॥ 7-45 యం. యస్. నాగనాథ అయ్యర్. 9-15 దక్షిణదేశపు జానపదాలు 9-45 కీర్తనలు.

ఉన్మాదమునకు
డాక్టర్ డబ్లియు. సి. రాయిగారి
సిద్ధౌషధము
అన్నిరకాల మానసికవ్యాధులకు పని చేయును. మీ వైద్యునితో సంప్రతించుము, లేనిచో ఈక్రింద వారికి వ్రాయుము.
ఎస్. సి. రాయ్ అండ్ కో,
167/3, కారన్‌వాలిస్ స్ట్రీట్, కలకత్తా.

ఆఫీసు పనివాళ్లు అలసట పోగొట్టుకొనవలెను

వర్తకం కోసము వరుగులెత్తడ మంటే, కష్టతరమైనవని అన్నమాట. అందువల్ల అధికమైన మానసిక శారీరకశక్తి వ్యయమగును ఈ అధికబలము చేకూర్చు కొనటానికి, జీవసత్వముల నివ్వగలిగిన ఔషధం వారికి కావాలి. ఆ ఔషధము ప్రతి వైద్యుడూ 'వింకోలా' అనే జవాబిస్తారు. S. T. V.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
అందరికన్ని మానవకోటికి అమూల్యదాయక మైనది
అహమ్మదాంజన్ డిపో,
పో. బా. నెం. 654, రాయపేట, మద్రాసు.

మొక్కజొన్న వంటకాలు



రుచికరమయిన పిండివంటలకు

మొక్కజొన్న పిండిని ఇతర ధాన్యాలతో, తిండిగింజలతో చేర్చి ఇడ్లీ, దోసెలు, బజ్జీలు, బోండాలు, ఇంకా ఇష్టమైన తదితర పిండి వంటలు చేసుకొంటే, చాలా బాగుంటవి.

కీరైకూటు (ఇద్దరు మనుష్యులకు)

ఉపయోగించవలసిన పదార్థాలు దక్షిణఇండియా కొలత

జొన్నమాతలు	¼ అణాకు
పీట్ల (ఉడకపెట్టడానికి)	1 అణాకు
ఆకుకూర	1 కట్ట
పీట్ల	2 పెద్ద చెంచాలు
ఉల్లిపాయలు	ఒకటి
మిరపకాయలు	రెండు
ఉప్పు	¼ చిన్న చెంచా
ఆవాలు	¼ చిన్న చెంచా
మినపపప్పు	¼ చిన్న చెంచా
రాళ్లా	2 చిన్న చెంచాలు
కొబ్బరిముక్కలు	2 చిన్న చెంచాలు

పాకవిధానము -1 రాత్రల్లా జొన్నలను నానేసి, ఒక అణాకుపీట్లల్లో ఉడకపెట్టాలి 2 ఐదునిముషాలు, ఆకుకూర, రెండు చెంచాల పీట్లల్లో ఉడకపెట్టాలి 3 పొయ్యిమీద కూడుతున్న పెనంలో ఒకచెంచా రాళ్లాను ఉల్లిపాయలను, మిరపకాయలను వేగించాలి. 4 ఇంకోపాత్ర తీసికొని పొయ్యిమీద పెట్టాలి వేడెక్కినతర్వాత చిన్నచెంచా రాళ్లా, ఆవాలు మినపపప్పు వేగించాలి. మినపపప్పు వేగినతర్వాత, ఆకుకూర, జొన్నలు, వేగిన ఉల్లిపాయలు, మిరపకాయలు, అన్నీ ఆగిన్నెలో వేసి, బాగా కలపాలి. 5. తురుమిన కొబ్బరికూడా కొంచెం కలిపి పొయ్యిమీదనుంచి దించివెయ్యాలి.

మద్రాసు గవర్నమెంటు, డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ పబ్లిసిటీవారిచే ప్రకటింపబడినది.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు
CUTICURA TALCUM POWDER